ప్రభాత సమాచారం
https: epaper.
prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
■ గురువారం | 12 మార్చి 2026 | ■ 11 పేజీలు

11



## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

■ ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ■ మైనారిటీస్ రెసిడెన్షియల్ స్కూల్‌లో ఘనంగా ఇఫ్తార్ విందు

# కాంగ్రెస్ పార్టీలో ఉగాది జోష్..!


## నేతల్లో పదవుల ఉత్కంఠ

■ ప్రభాత సమాచారం, ఆదిలాబాద్ ప్రతినిధి

■ హస్తం నేతలకు పండగ గిఫ్ట్ ■ ఉమ్మడి జిల్లాలో నామినేటెడ్ పదవుల సందడి! ■ రేవంత్ మార్క్ 'బొనాంజా'
■ కార్పొరేషన్ చైర్మన్ పీఠం ఎవరికి? ■ అధిష్టానం ప్రసన్నం కోసం పైరవీల పర్వం..
■ ఆదిలాబాద్ సీనియర్ల క్యూ ■ మూడేళ్ల పదవీ కాలం.. మూడంటే మూడు వారాల గడువు!
■ జిల్లా పదవుల నుంచి స్టేట్ కార్పొరేషన్ల దాకా.. ■ రేసులో ఉమ్మడి జిల్లా హేమాహేమీలు!

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తల్లో ఉగాది ఆశలు పెరుగుతున్నాయి. పండగలోపు అధికార పార్టీకి సంబంధించిన పార్టీ పదవులతో పాటు నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌లు ప్రకటించారు. సరిగ్గా మూడు వారాలు సమయం మాత్రమే మిగిలి ఉండగా.. ఉగాది బొనాంజా ఎవరిని వరిస్తుందోనన్న ఉత్కంఠ కాంగ్రెస్ ముఖ్య నేతల్లో నెలకొంది. దీంతో పదవుల కోసం ప్రయత్నాలు కాంగ్రెస్ నేతలు అధిష్టానం ముఖ్యనేతలను, మంత్రులను, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులను, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలను ప్రసన్నం చేసుకునే పనిలో పడుతున్నారు. ఈనెల మూడో వారంలో ఉగాది పండగ వస్తున్న నేపథ్యంలో పండగలోపు అధికార పార్టీకి సంబంధించిన పార్టీ పదవులతో పాటు నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ లు ప్రక టించారు. సరిగ్గా మూడు వారాలు సమయం మా త్రమే మిగిలి ఉండగా.. ఉగాది బొనాంజా ఎవరిని వరిస్తుందోనన్న ఉత్కంఠ కాంగ్రెస్ ముఖ్య నేతల్లో నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటిపోగా... మిగిలిన మూడేళ్ల వ్యవధిలో అధికార పదవులు అనుభవించాలన్న ఆశ కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు పెరుగుతున్నది. దీంతో పదవుల కోసం ప్రయత్నాలు మొదలుపెట్టిన కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు అధి ష్టానం ముఖ్యనేతలను, మంత్రులను, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులను, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలను ప్రసన్న చేసుకునే పనిలో పడుతున్నారు.



7లో

11



## కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరఫున గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లకు సన్మానం చేశారు. డిసిసి అధ్యక్షుడు బొజ్జు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల ప్రకారం మండల స్థాయి జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేయాల్సి ఉందని, పార్టీ కోసం కష్టపడి పని చేసే వారికి కమి టీలలో అవకాశం ఇచ్చి కాంగ్రెస్ పార్టీని బూత్ లెవల్ నుండి పై స్థాయి వరకు బలోపేతం చేయడానికి కృషి చేయాలని ఈసందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

ఆర్టీసీ బస్సును

## ఢీకొట్టిన ఇసుక టిప్పర్

■ బస్సులో 34మంది ప్రయాణికులు
■ తప్పిన పెద్ద ప్రమాదం
■ బస్సు డ్రైవర్‌కు తీవ్ర గాయాలు
■ మరో ఆరుగురికి స్వల్ప గాయాలు

నిర్మల్ జిల్లా బాసరలోని శివాజీ చౌక్ ఫ్లైఓవర్ వద్ద సోమవారం ఆర్టీసీ బస్సు, ఇసుక టిప్పర్ ఢీకొన్నాయి. నిజామాబాద్ నుంచి భైంసాకు 34మంది ప్రయాణికులతో వెళ్తున్న బస్సు టిప్పర్‌ను ఢీకొట్టింది. ఆర్టీసీ డ్రైవర్ రియాజ్ అప్రమత్తతతో పెద్ద ప్ర మాదం తృటిలో తప్పిందని స్థానికులు తెలిపారు.





3

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

■ మంత్రి గడ్డం వివేకానంద ■ చెన్నూర్ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారంలో వెల్లడి
■ రూ. 23 వేల కోట్ల రుణమాఫీతో రైతులకు ఊరటనిచ్చిన ప్రభుత్వం
■ వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా రూ.45 కోట్లతో ప్రత్యామ్నాయ చర్యలు
■ 'అమృత్' పథకం ద్వారా ఇంటింటికీ నల్లా కనెక్షన్లు ■ పట్టణంలో త్వరలో బస్ డిపో ఏర్పాటు

రాష్ట్రంలో రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం చెన్నూర్ పట్టణంలో గల పాత మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా మార్కెటింగ్ అధికారి షహబుద్దీన్, మున్సిపల్ చైర్ పర్సన్ పెద్దింటి పద్మ, వైస్ చైర్ పర్సన్ నాయకపు వినయ్, డిసిసి ప్రతినిధి రఘునాథ్ రెడ్డి, అధికారులతో కలిసి హాజరై మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మహేష్ ప్రసాద్ తివారి, వైస్‌చైర్ పర్సన్ పాపిరెడ్డి, కమిటీ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు.

# మహిళా సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత

**ఇందిరా మహిళా శక్తితో ఆర్థిక అభ్యున్నతి - జైపూర్‌లో గ్రామైఖ్య సంఘ భవనాలకు భూమి పూజ చేసిన మంత్రి వివేక్**
**మహిళా శక్తి పథకం ద్వారా సోలార్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, క్యాంటీన్ల నిర్వహణలో మహిళలకు ప్రోత్సాహం**
**15 ఏళ్ల బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ - జైపూర్ పవర్ ప్లాంట్‌లో ఉద్యోగ అవకాశాల్లో ప్రాధాన్యత.**
**'అమ్మ ఆదర్శ పాఠశాలల' కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యార్థుల సంఖ్య 3 శాతం పెంపు**







జైపూర్, మార్చి 11 (ప్రభాత సమాచారం)
మహిళా సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండలం ఇందారం గ్రామంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మండల తహసిల్దార్ వనజా రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ, డిసిసి ప్రతినిధి రఘునాథ్ రెడ్డి లతో కలిసి గ్రామైఖ్య సంఘాల భవనాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల సంక్షేమం, అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ క్రమంలో 30 లక్షల రూపాయల వ్యయంతో 3 గ్రామైఖ్య సంఘాల భవన నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలో 3 కోట్ల 50 లక్షల రూపాయలతో 35 భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధి దిశగా ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా సౌర విద్యుత్ ప్లాంట్, పెట్రోల్ బంకుల నిర్వహణతో పాటు ఇందిరా శక్తి క్యాంటీన్స్, పెరటి కోళ్ల పెంపకం, ఇతర అనేక వ్యాపారాలలో ప్రోత్సహిస్తూ మహిళలను ముందంజలో ఉంచే విధంగా కృషి చేస్తుందని తెలిపారు. మహిళలకు వడ్డీ లేని రుణ సదుపాయం కల్పించి, బ్యాంకు లింకేజీ రుణాల ద్వారా వ్యాపార అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. రుణం పొందిన స్వయం సహాయక సంఘాలు సకాలంలో చెల్లించి తిరిగి రుణం పొంది తమ వ్యాపారాలను మరింత అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. మహిళలు తాము చేపట్టిన వ్యాపారాలను క్రమ పద్ధతిలో నిర్వహిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాయితీ గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. జైపూర్ మండలానికి 753 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా 200 ఇండ్లు స్లాబ్ స్థాయిలో ఉన్నాయని, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాని అర్హులైన లబ్ధిదారులకు వచ్చే విడతలో అందించడం జరుగుతుందని తెలిపారు. 15 సంవత్సరాల వయసు కలిగిన బాలికలకు ప్రభుత్వం హెచ్ పి వి వ్యాక్సిన్ ఉచితంగా అందిస్తుందని, భవిష్యత్తులో క్యాన్సర్ వ్యాధిని సమూలంగా నిర్మూలించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. జైపూర్ మండలంలో చేపట్టిన 1 వెయ్యి 250 మెగా వాట్ల పవర్ ప్లాంట్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని, ప్లాంట్ ఏర్పాటులో భాగంగా భూములు కోల్పోయిన పట్టాదారులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు మంజూరు చేసి ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌక ధరల దుకాణాల ద్వారా దాదాపు 13 వేల కోట్ల రూపాయలతో రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలతో చెన్నూర్ నుండి హైదరాబాద్ వరకు బస్సు సర్వీసులను నిర్వహించడం జరుగుతుందని, అదనంగా మరొక బస్సు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.. అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని, ప్రజా సంక్షేమంలో భాగంగా గ్యారంటీ పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పారిశుద్ధ్యం, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న ఫైళ్ల క్లియరెన్స్, ఆరోగ్యం, అరైవ్ అలైవ్, సంక్షేమం, పిల్లల భద్రత, వ్యవసాయం, విద్య, యువత, మహిళలు, పర్యావరణం తదితర అంశాలపై ప్రణాళికలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి జిల్లాలోని గ్రామపంచాయతీల సర్పంచ్ లు, మున్సిపల్ కార్పొరేషన్/మున్సిపల్ కార్పొరేటర్లు/కౌన్సిలర్లకు జిల్లా కేంద్రాలలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మండలంలోని 39 మంది కళ్యాణలక్ష్మి /షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. నిరుపేద ఆడపడుచులకు వివాహానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, మండలంలో ఇప్పటివరకు 375 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా వ్యాపార రంగాలలో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తూ మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలు ఎలక్ట్రిక్ బస్సుల ద్వారా అదనపు ఆదాయం పొందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామపంచాయతీలలో కార్యాలయ భవనాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మహిళా సమాఖ్య భవనాల ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ చర్యలు చేపట్టడం జరుగుతుందని, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వామ్యులను చేయడం జరిగిందని, తద్వారా ప్రభుత్వ పాఠశాలలను 3 శాతం విద్యార్థుల సంఖ్య పెంపొందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామైఖ్య సంఘాల మహిళలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విధులతో పాటు మానసిక ఉల్లాసం తప్పనిసరి

**ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**





ఆదిలాబాద్, మార్చి 11 (ప్రభాత సమాచారం)
ఆదిలాబాద్ జిల్లా పోలీసు సిబ్బంది విధుల్లో నిత్యం ఉంటూ ప్రజలకు సేవలు అందిస్తున్న నేపథ్యంలో, వారి శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసాన్ని పెంపొందించేందుకు ఆదిలాబాద్ జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఇండోర్ స్పోర్ట్స్ ప్రాంగణాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ బుధవారం శాస్త్రక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ సిబ్బంది రోజువారీ విధుల్లో అనేక సవాళ్లు ఎదుర్కొంటారని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో శారీరక వ్యాయామం, క్రీడలు, వినోదాత్మక కార్యక్రమాలు సిబ్బందికి మానసిక ప్రశాంతతను అందించడమే కాకుండా వారి పనితీరును కూడా మెరుగుపరుస్తాయని పేర్కొన్నారు. పోలీసు సిబ్బంది ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని హెడ్‌క్వార్టర్స్‌లో ప్రత్యేకంగా స్నూకర్ మరియు టేబుల్ టెన్నిస్ వంటి ఇండోర్ క్రీడలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ క్రీడల ద్వారా సిబ్బంది విధుల అనంతరం కొంత సమయం క్రీడల్లో పాల్గొని శారీరక దృఢత్వం మానసిక ఉల్లాసాన్ని పొందవచ్చని అన్నారు. అదేవిధంగా, ఇలాంటి సౌకర్యాలు సిబ్బంది మధ్య స్నేహభావం, ఐక్యత ఉత్సాహాన్ని పెంపొందించడంలో కూడా కీలక పాత్ర పోషిస్తాయని జిల్లా ఎస్పీ తెలిపారు. పోలీస్ శాఖలో ఆరోగ్యకరమైన వాతావరణం ఉండటం ద్వారా ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించగలమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ సురేందర్ రావు, ఎఎస్పీ మౌనిక, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, డీఎస్పీలు శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, ఇంద్రవర్ధన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు జిల్లా పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



## కళ్ళకు కాటుక విషయంలో జాగ్రత్త పడాలి

నిర్మల్, మార్చి 11 (ప్రభాత సమాచారం)
నిర్మల్ జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో తల్లిదండ్రులు ఇప్పటికీ చిన్న పిల్లల విషయంలో కొన్ని మూఢనమ్మకాలను పాటిస్తూ కాటుక కళ్ళకు రుద్దడం వల్ల పిల్లలకు కంటి జబ్బులు చూపే ప్రమాదం ఉందని పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ నాశం స్వప్న పేర్కొన్నారు. ఇటీవల కాలంలో వివిధ పిల్లల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్న పిల్లలు, నవజాత శిశువులకు తల్లిదండ్రులు కళ్ళకు కాటుక రుద్దడం వల్ల కంటి ఇన్ఫెక్షన్ వ్యాధులు వస్తున్నాయని ఇది పిల్లలకు చాలా ప్రమాదకరమని తెలిపారు. కాటుకలో వినియోగించుకునే రసాయన కెమికల్ కారణంగా కళ్ళ నుంచి నీళ్లు కారడం ఇన్ఫెక్షన్ గురి కావడం ఇతర అనారోగ్య సమస్యలు ఏర్పడే అవకాశం ఉన్నందున తల్లిదండ్రులు కాటుకను కండ్లకు రుద్ద వద్దని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ చాలామంది తల్లులు తమ పిల్లలకు దిష్టి తగులుతుందని మూఢనమ్మకంతో కళ్ళకు చెంపలకు అరిచేతికి నుదుటిపై కాటుకను ఎక్కువ మోతాదులో వినియోగిస్తున్నారని అన్నారు. పిల్లల విషయంలో తల్లిదండ్రులకు దీనిపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని తల్లిదండ్రులు కూడా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## ప్రజల మనస్సు గెలిచేలా పనిచేయాలి

నిర్మల్, మార్చి 11 (ప్రభాత సమాచారం)
ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి, పేద ప్రజలకు అండగా నిలవాలని డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కాంగ్రెస్ కౌన్సిలర్లకు సూచించారు. నిర్మల్, ఖానాపూర్, బైంసా మున్సిపాలిటీల్లో గెలుపొందిన కౌన్సిలర్లను బుధవారం ఘనంగా సన్మానించారు. ఎన్నికల్లో ప్రజల మద్దతుతో గెలిచిన కౌన్సిలర్లు కాలనీల అభివృద్ధికి పాటుపడాలని ఆయన కోరారు. కార్యక్రమంలో శ్రీహరి రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## రిమ్స్‌లో ఆదివాసీ బాలింత మృతి

ఉట్నూర్, మార్చి 11 (ప్రభాత సమాచారం)
ఉట్నూర్ మండల కేంద్రంలోని రాంజీ గోండుగూడకు చెందిన ఆత్రం గంగుబాయి (25) అనే బాలింత రిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. మృతురాలి బంధువులు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అదనపు వైద్యాధికారి డాక్టర్ కుడ్మేత మనోహర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఫిబ్రవరి 28న రెండవ కాన్పు ప్రసూతి కోసం రిమ్స్‌లో చేరారు. అదేరోజు పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం ఇంటికి వెళ్లిన బాలింత ఈనెల 9న అనారోగ్యానికి గురైంది. దీంతో కుటుంబ సభ్యులు మళ్లీ రిమ్స్ ఆస్పత్రికి తీసుకొచ్చారు. వైద్యులు ఆమెకు చికిత్స అందిస్తుండగా మంగళవారం తెల్లవారు జామున మృతి చెందిందని తెలిపారు. మృతి చెందిన గంగుబాయి పొట్టపై వింత మరకలు తేలడంతో కుటుంబ సభ్యులు వైద్యుల నిర్లక్ష్యంతోనే ఆమె మరణించిందని ఆరోపిస్తున్నారు. కాగా బాలింత మృతిపై కలెక్టర్ రాజర్షి షా, ఐటీడీఏ పి.ఓ యువరాజ్ మార్మట్ పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. కాగా పుట్టిన మగ శిశువును అన్ని రకాలుగా, ఆదుకోవాలని శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు.





# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- మంత్రి గడ్డం వివేకానంద - చెన్నూర్ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారంలో వెల్లడి**
**- రూ. 23 వేల కోట్ల రుణమాఫీతో రైతులకు ఊరటనిచ్చిన ప్రభుత్వం**
**- వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా రూ.45 కోట్లతో ప్రత్యామ్నాయ చర్యలు**
**- 'అమృత్' పథకం ద్వారా ఇంటింటికీ నల్లా కనెక్షన్లు - పట్టణంలో త్వరలో బస్ డిపో ఏర్పాటు**

**చెన్నూర్, మార్చి 11 (ప్రభాత సమాచారం)**
రాష్ట్రంలో రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని చెన్నూర్ పట్టణంలో గల పాత మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా మార్కెటింగ్ అధికారి షహబుద్దీన్, మున్సిపల్ చైర్ పర్సన్ పెద్దింటి పద్మ, వైస్ చైర్ పర్సన్ నాయకపు వినయ్, డిసిసి ప్రతినిధి రఘునాథ్ రెడ్డి, అధికారులతో కలిసి హాజరై మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మహేష్ ప్రసాద్ తివారి, వైస్‌చైర్ పర్సన్ పాపిరెడ్డి, కమిటీ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రైతుల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రైతు రుణమాఫీ పథకంలో భాగంగా 2 లక్షల రూపాయల వరకు రుణం గల రాష్ట్రంలోని రైతుల ఖాతాలలో 23 వేల కోట్ల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. రైతు భరోసా పథకంలో భాగంగా 9 వేల కోట్ల రూపాయలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో రైతుల వద్ద నుండి అధిక మొత్తంలో పంట ఉత్పత్తులు కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారెంటీ పథకాలను పూర్తిస్థాయిలో అమలుచేసి అర్హులైన లబ్ధిదారులకు అందించే విధంగా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెన్నూర్ పట్టణంలో బస్ డిపో ఏర్పాటులో భాగంగా భూ వివాదాన్ని త్వరగా పరిష్కరించి డిపో ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని, చెన్నూర్ నుండి హైదరాబాద్ కు ప్రస్తుతం నడిపిస్తున్న బస్సులకు అదనంగా మరొక బస్సు ఏర్పాటుకు చర్యలు చేపడతామని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలో నీటి పారుదల ప్రాజెక్టు ఏర్పాటు, ప్రజలందరికీ నిరంతరం తాగునీటి సరఫరా చేసే విధంగా చేపడుతున్న చర్యలలో భాగంగా అమృత్ పథకం అమలు చేస్తూ నీటి ట్యాంకులు, పైప్ లైన్ ల పనులు కొనసాగుతున్నాయని, తద్వారా ఇంటింటికి నీటిని అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. వచ్చే వేసవిలో నీటి సమస్య లేకుండా 45 కోట్ల రూపాయల ప్రతిపాదనలతో ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చెన్నూర్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా నుండి ట్యాంక్ బండ్ వరకు రహదారి విస్తరణ పనులు త్వరలోనే చేపడతామని, ఈ క్రమంలో వ్యాపారస్తులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 18 వార్డులలో నగర అభివృద్ధి నిధుల ద్వారా అభివృద్ధి పనులు చేపడతామని, చెన్నూర్ నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన మార్కెట్ కమిటీ ప్రతినిధులు రైతు సమస్యలపై నిరంతరం పర్యవేక్షిస్తూ పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని, రైతులకు అవసరమైన పంట మెలకువలు, పంట మార్పిడి విధానం, వాణిజ్య పంటల సాగు, పంట ఉత్పత్తుల విక్రయం ఇతర అంశాలలో రైతులకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతన మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు, సభ్యులు ఎల్లవేళలా రైతులకు అందుబాటులో ఉంటూ రైతు సంక్షేమం దిశగా కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వరి ధాన్యం, పత్తి ఉత్పత్తులను కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వ నిర్ణీత మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అంతకుముందు చెన్నూర్ పట్టణంలోని ఎస్ ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్ లో 10వ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షల నేపథ్యంలో జైపూర్ ఎ.సి.పి. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పరీక్ష పాడ్, పెన్నులను పంపిణీ చేసి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ చెన్నూర్ పట్టణంలో కొనసాగుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ మండలం పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పారిశుధ్య పనులను మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తో కలిసి పరిశీలించారు. గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలను సందర్శించి భోజనశాల, పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించి వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. 9వ తరగతి విద్యార్థులకు స్వయంగా పాఠ్యాంశాలు బోధించి వారి అభ్యాసన సామర్థ్యాలను పరీక్షించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





## హెచ్‌పీవీ వాక్సినేషన్ కార్యక్రమాన్ని
# ప్రారంభించిన ఎమ్మెల్యే పాల్వాయి

**సిర్పూర్ (టి), మార్చి 11 (ప్రభాత సమాచారం)**
సిర్పూర్ టీ సామాజిక ఆసుపత్రిలో బుధవారం భారత ప్రభుత్వం చేపట్టిన హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా హెచ్‌పీవీ టీకా వేసి వాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 14-15 సంవత్సరాల టీనేజ్ అమ్మాయిలు తప్పనిసరిగా హెచ్‌పీవీ వాక్సినేషన్ చేయించుకోవాలని సూచించారు. ఇలా చేయించుకోవడం ద్వారా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ బారిన పడకుండా కాపాడుకోవచ్చని తెలిపారు. అనంతరం సామాజిక ఆసుపత్రిని సందర్శించిన ఆయన అక్కడి సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సిర్పూర్ సామాజిక ఆసుపత్రిలో వైద్య సేవలు మెరుగుపడుతున్నాయని, మరిన్ని సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. సామాజిక ఆసుపత్రికి కంప్యూటరైజ్డ్ ఎక్స్‌రే మిషన్ మంజూరు చేయించానని, ఏప్రిల్ మొదటి వారంలో కొత్త ఎక్స్‌రే మిషన్ ప్రారంభోత్సవానికి మళ్లీ వస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమ్యూనిటీ హెల్త్ సూపరింటెండెంట్ డాక్టర్ అవినాష్, సిర్పూర్ టౌన్ సర్పంచ్ ఒడ్డేటి నాగమణి, డా. జోగేందర్, డా. అనూష, నర్సన్న, ఆసుపత్రి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి తిరుపతి, సర్పంచ్ చనకపురే లావణ్య, ఉపసర్పంచ్ దుర్గం ప్రశాంత్, దివాకర్, నాయకులు నేరేళ్ల అశోక్ పాల్గొన్నారు.



# పాఠశాలకు చేయూత అభినందనీయం

**నిర్మల్, మార్చి 11 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలు పేదవారే కావడంతో వారికి చేయూత అందించేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని జిల్లా జడ్జి శ్రీవాణి అన్నారు. మంగళవారం ఉన్నత పాఠశాల కస్బాలో దివ్యాంగ శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈరోజు వాటర్ ప్యూరిఫై మిషన్ను పంపిణీ చేశారు. దీనికి ముఖ్య అతిథులుగా నిర్మల్ జిల్లా జడ్జి లీగల్ సర్వీసెస్ అథారిటీ శ్రీవాణి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. పాఠశాలలో స్థానిక సమస్యలపై విద్యార్థులను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు లీగల్ సర్వీసెస్



అథారిటీ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ రాధిక అలాగే డిఇఓ భోజన్న ప్రధానోపాధ్యాయులు వాని మేడం ఎన్జీవో చైర్మన్ మహేష్ ఆదిత్య హాస్పిటల్ ప్రమోద్ చంద్ర, ఉపాధ్యాయ బృందం అలాగే జిల్లా కోర్టు అధికారులు పాల్గొన్నారు

# టాలెంట్ టెస్ట్ బహుమతుల ప్రధానోత్సవం



**జన్నారం, మార్చి 11 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలం భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్ బహుమతుల ప్రధానోత్సవం జన్నారం మండలంలో విజయవంతంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జన్నారం మండల విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్ మరియు అగ్నిమాపక మండల అధికారి శ్రీనివాసరావు హాజరై టాలెంట్ టెస్ట్‌లో విజయం సాధించిన విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు. కార్యక్రమంలో స్లేట్ హై స్కూల్ అల్వియా షిఫాలీ మండల ప్రథమ స్థానం గెలుపొందారు. ద్వితీయ స్థానం లిటిల్ హాన్స్ స్కూల్ డెరిన్ సైజు తృతీయ స్థానం జయరాని స్కూల్ అక్షర కేజీబీవీ శివాని, ఆశ్రమ బాలికల పాఠశాల శైలజ, ఆశ్రమ బాలుర పాఠశాల రమేష్, పాఠశాల జన్నారం సాయి తేజ, ప్రభుత్వ సెకండరీ పాఠశాల బాలికల అక్షిత వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీయడానికి ఇటువంటి టాలెంట్ టెస్ట్‌లు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు యుఎస్ఎఫ్ఐ తరఫున టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు పోటీ పరీక్షలకు సిద్ధమవుతూ తమ భవిష్యత్తును బలంగా నిర్మించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అల్లం సాయి తేజ , జిల్లా ఉపాధ్యక్షుడు మణిచరణ్, జిల్లా కమిటీ రెహమాన్, విద్యార్థులను అభినందిస్తూ, పాల్గొన్న పాఠశాలల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులకు యుఎస్ఎఫ్ఐ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## గాలికుంటు వ్యాధి నివారణ
# టీకాలు వేయించాలి

**నిర్మల్, మార్చి 11 (ప్రభాత సమాచారం)**
పాడి రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సూచించారు. నిర్మల్ రూరల్ మండలం వెంగ్వాపేట్ గ్రామంలోని ప్రాథమిక పశు వైద్య కేంద్రంలో బుధవారం ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. పాడి రైతుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# విలేకరిపై కేసును తొలగించాలి

**కన్నెపల్లి, మార్చి 11 (ప్రభాత సమాచారం)**
కన్నెపల్లి మండలంలో విలేకరిపై అక్రమంగా పెట్టిన అట్రాసిటీ కేసును తొలగించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏమాజీ కన్నెపల్లి ఎస్ఐకి వినతి పత్రం అందజేశారు. తప్పుడు ఫిర్యాదు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కేశవరెడ్డి, శ్రీనివాస్, గోవర్ధన్, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## జనాభా లెక్కల విధులు
# సమర్థవంతంగా నిర్వహించాలి
### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, మార్చి 11 (ప్రభాత సమాచారం)**
జనాభా లెక్కల విధులు సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి జిల్లాలోని మండలాల తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేయబోయే సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు జనాభా లెక్కల ప్రాతిపదిక ఉపయోగపడుతుందని తెలిపారు. జనాభా లెక్కల విధులను సక్రమంగా నిర్వహించాలని, తద్వారా ప్రజలకు అందించవలసిన మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాలపై ప్రభుత్వానికి అవగాహన వస్తుందని తెలిపారు. జనాభా లెక్కల ప్రక్రియ నిర్వహణ, సాంకేతికత వినియోగం, ఇతర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి డిజిటల్ పద్ధతిలో జనాభా గణనను నిర్వహించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జనగణన ప్రక్రియను పారదర్శకంగా, లోప రహితంగా పూర్తి చేయాలని, జనగణన ద్వారా సేకరించే గణాంకాలు గ్రామ, పట్టణ, రాష్ట్ర, జాతీయ స్థాయిలో అభివద్ధి ప్రణాళికల రూపకల్పనకు పునాది వంటివని తెలిపారు. పాఠశాలలు, ఆసుపత్రులు, రహదారులు, తాగునీటి సదుపాయాలు వంటి మౌలిక వసతుల కల్పనకు, అలాగే సంక్షేమ పథకాలు అర్హులకు చేరవేయడానికి ఖచ్చితమైన గణాంకాలు అవసరమని తెలిపారు. వయస్సు, విద్యార్హత, వృత్తి, సామాజిక వర్గం, మౌలిక వసతుల వివరాలు వంటి అంశాల్లో ఎటు వంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని, ఖచ్చితమైన సమాచారం మాత్రమే నమోదు చేయాలని, 33 అంశాలపై సమగ్ర సమాచారం సేకరించాలని తెలిపారు. మొదటి దశలో నివాస గృహాలతో పాటు అన్ని రకాల భవనాలు, కుటుంబ వివరాలను, 2వ దశలో వ్యక్తిగత వివరాలను సేకరించడం జరుగుతుందని, దేశంలోనే తొలిసారిగా డిజిటల్ పద్ధతి ద్వారా జనాభా గణనను పూర్తిగా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జనాభా గణనలో అందరూ పాల్గొని వాస్తవ వివరాలను వెల్లడించాలని, ఎవరి వివరాలు బహిర్గతం కాకుండా, సర్వర్‌లో నేరుగా నిల్వ ఉండేలా సాంకేతికతను ఉపయోగించడం జరుగుతుందని తెలిపి. స్వీయ ప్రకటన చాలా ముఖ్యమని, అధికారులు, ఎన్యూమరేటర్లు సమన్వయంతో పనిచేయాలని, అధికారులు ప్రతి రోజు జనాభా గణన ప్రక్రియను సమీక్షించాలని, నిర్ణీత కాలపరిమితి లోపు జనాభా గణన ప్రక్రియను మెరుగైన రీతిలో పూర్తి చేయడానికి అందుబాటులో ఉన్న సిబ్బంది సిద్ధంగా ఉండాలని తెలిపారు. ప్రణాళికలు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల రూపకల్పనకు దోహదపడే జనాభా గణన ప్రక్రియను నిబద్ధతతో నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.





## విద్యార్థులకు
# ఆత్మవిశ్వాసమే మొదటి బలం
### వ్యక్తిత్వ వికాస నిపుణులు శ్రీనివాస్

**తాండూర్, మార్చి 11 (ప్రభాత సమాచారం)**
ఆత్మవిశ్వాసమే విద్యార్థులకు మొదటి బలమని హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు తాడూరి శ్రీనివాస్ ఆచార్య, తాండూర్ ఎంఈవో శ్రీనివాస్ అన్నారు. మండలంలోని రేచిని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థులకు నిర్వహించిన మోటివేషన్ క్లాసులకు వారు ముఖ్యఅతిథులుగా హాజరై అవగాహన కల్పించారు. మంచి ఆలోచనతో లక్ష్యంతో ఉండాలని, దానికి తోటు పట్టుదల ఎంతో అవసరమని పేర్కొన్నారు. జీవితంలో గొప్పవాళ్ల జీవితాలను ఆదర్శంగా తీసుకుని రాణిస్తే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మోటివేషనల్ స్పీకర్, సైకలాజిస్ట్ గ్రాఫాలజిస్ట్ సత్యప్రకాష్, చిరంజీవి మాట్లాడుతూ విద్యార్థులు పరీక్ష ఎలా రాయాలి. భయాన్ని ఎలా తొలగించుకోవాలి, మంచి ప్రవర్తన కలిగిఉండడం అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ప్రదీప్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



**ఆసిఫాబాద్, మార్చి 11 (ప్రభాత సమాచారం)**
దివ్యాంగులు సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కె హరిత అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న సదరం శిబిరాన్ని బుధవారం కలెక్టర్ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సదరం శిబిరంకు వచ్చే దివ్యాంగులకు కల్పిస్తున్న సౌకర్యాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులకు తాగునీరు, చక్రాల కుర్చీలు అందుబాటులో ఉంచాలని అన్నారు. స్లాట్ బుక్ చేసిన వారు సదరం శిబిరానికి వచ్చేలా పర్యవేక్షించాలన్నారు. సదరం శిబిరంలో కంటి చూపు, మానసిక వైకల్యం, సికల్ సెల్, తలసేమియా, హిమోఫిలియా, మూగ, చెవిటి, ఎముకల వైకల్యం ఉన్న వారు శిబిరాలకు హాజరై నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని కలెక్టర్ తెలిపారు.

# హనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేయాలి



**కాగజ్‌నగర్, మార్చి 11 (ప్రభాత సమాచారం)**
కాగజ్‌నగర్ పట్టణంలో నిర్వహించనున్న శ్రీ వీర హనుమాన్ శోభాయాత్రను విజయవంతంగా నిర్వహించాలని హిందూ జాగరణ్ మంచ్ నాయకులు పిలుపునిచ్చారు.పట్టణంలోని అగ్రసేన్ భవన్‌లో హిందూ జాగరణ్ మంచ్ క ఆధ్వర్యంలో ముఖ్య సమావేశం నిర్వహించారు. ఏప్రిల్ 2న పట్టణంలో నిర్వహించనున్న శ్రీ వీర హనుమాన్ శోభాయాత్ర ఏర్పాట్లపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. శోభాయాత్ర మార్గం, భద్రతా ఏర్పాట్లు, వాహనాల నిర్వహణ, భక్తుల పాల్గొనడం, స్వచ్ఛంద సేవకుల బాధ్యతలు వంటి అంశాలపై సభ్యులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. శోభాయాత్రను భక్తి భావంతో, శాంతియుతంగా మరియు ఘనంగా నిర్వహించేందుకు పట్టణంలోని హిందూ సంఘాలు, యువకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో హిందూ జాగరణ్ మంచ్ నాయకులు, సభ్యులు మరియు పట్టణానికి చెందిన పలువురు హిందూ బంధువులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్యంపై దృష్టి పెట్టాలి

**ఆసిఫాబాద్, మార్చి 11 (ప్రభాత సమాచారం)**
పారిశుద్ధ్యంపై దృష్టి పెట్టాలని కలెక్టర్ కె. హరిత అధికారులను ఆదేశించారు. ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని పిల్లల ఉద్యానవనంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పారిశుధ్య కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, మున్సిపల్ చైర్మన్ మెంగ్రే ఆకాష్, వైస్ చైర్మన్ ఎం.డి. అహ్మద్, కౌన్సిలర్లతో కలిసి ఉద్యానవనాన్ని పరిశీలించి పట్టణ పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గజానంద్, కౌన్సిలర్లు వినోద్, స్వప్నరాణి, కృష్ణమ్మ, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పెంచికలపేట కాంగ్రెస్
# మండలాధ్యక్షుడిగా రాజన్న

**పెంచికల్‌పేట, మార్చి 11 (ప్రభాత సమాచారం)**
పెంచికలపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా సముద్రాల రాజన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం ఎమ్మెల్సీ దండె విఠల్, డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ఆధ్వర్యంలో నియామకం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ పట్ల రాజన్న చేస్తున్న సేవలను గుర్తించి ఆనకు మండలాధ్యక్షుడి బాధ్యతలను అప్పగించినట్లు తెలిపారు. అనంతరం ఆయనను సన్మానించి నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు సిడాం గణపతి, శ్యాంరావు, సర్పంచ్ ఉస్మాన్, రాజన్న, చంద్రమౌళి, సుధాకర్, మధునయ్య, సదాశివ్, శంకర్‌గౌడ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### కౌటాల మండలాధ్యక్షుడిగా గంగారాం...

కాంగ్రెస్ పార్టీ కౌటాల మండలాధ్యక్షుడిగా నికోడే గంగారాంను డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, ఎమ్మెల్సీ దండె విఠల్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంతకు ముందు బీఆర్ఎస్ నుంచి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాంతయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి



**బెజ్జూర్, మార్చి 11 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ అన్నారు. మండల కేంద్రంలోని ఓ పంక్షన్ హాల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్సీ దండె విఠల్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీ పటిష్టం చేసేందుకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. కష్ట పడ్డ కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడు గుర్తింపు ఇస్తుందన్నారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కలిసి కట్టుగా పని చేసి అత్యధిక సీట్లు గెలిపించుకోవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో దేశంలో రాహుల్ గాంధీని ప్రధానిగా చూడడమే పార్టీ లక్ష్యమన్నారు. ఎమ్మెల్సీ దండె విఠల్ మాట్లాడుఏతూ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మండల కమిటీలు ఎన్నిక కోసం దరఖాస్తుల స్వీకరణ కంఒనసాగుతుందని అన్నారురర. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పేద ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు. కార్యక్రమంలో నాయకులు హర్షద్, శ్యాంరావు, శ్రీవర్ధర్, జగ్గాగౌడ్, విశ్వేశధ్వర్, నహిర్ అలీ, పుష్పలత, శంకర్ పాల్గొన్నారు.

### అధికారుల నిర్లక్ష్యానికి ఇద్దరు

# పసిప్రాయాలకు విద్యుత్ షాక్

**మంచిర్యాల, మార్చి 11 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా భీమిని మండలం రాంపూర్ గ్రామంలో సోమవారం సాయంత్రం ఇద్దరు వలస కుటుంబాలకు చెందిన ఇద్దరు చిన్నారులకు విద్యుత్ షాక్ తగిలిన ఘటన రాంపూర్ గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే ఖరీఫ్ సీజన్ పత్తి తీయడానికి ఇతర రాష్ట్రాల నుండి కూలీల ను తీసుకువచ్చారు. రాంపూర్ గ్రామానికి రాజస్థాన్ వలస కూలీలను తీసుకువచ్చారు. ఎక్కువ మొత్తంలో పత్తి పంట వేసిన కొందరు గ్రామ రైతులు వలస కూలీలకు గ్రామంలోని కొద్ది దూరంలో గుడారాలు ఏర్పాటు చేసి వసతి కల్పించారు.దీనితో పాటు గుడారాలలో విద్యుత్ దీపాలు వెలగడానికి ప్రధాన రహదారుల వెంట ఉన్న విద్యుత్ స్తంభాల నుండి అక్రమంగా విద్యుత్ సౌకర్యాన్ని కూడా కల్పించారు. సోమవారం సాయంత్రం గుడారాల వద్ద ఇద్దరు చిన్నారులు విద్యుత్ స్తంభాలకు ఇనుప తీగ ధ్వారా విద్యుత్ వైర్లకు వేయడంతో ఇద్దరు చిన్నారులు విద్యుత్ షాకు గురై గాయాల పాలయ్యారు. ఈ ఘటన గ్రామంలో దావాణంలా వ్యాపించింది. ఈ విషయం తెలుసుకున్న వెంటనే కూలీలను తీసుకొచ్చిన వ్యక్తి గుట్టు చప్పుడు కాకుండా గాయాలైన ఇద్దరిని ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. ఈ విషయం బయటికి తెలిస్తే ఏమవుతుందోనని బయటికి పొక్కకుండ రాత్రికి రాత్రే ఒక వలస కూలి కుటుంబాన్ని



గ్రామం నుండి పంపించినట్లు తెలుస్తోంది.

**వలస కూలీల గుడారాలకు అక్రమ విద్యుత్...**

విద్యుత్ శాఖకు గురైన మరో 8 సంవత్సరాల బాబు కుటుంబాన్ని అక్కడి నుండి మరొక చోటికి తరలించి వారికి వసతి కల్పించారు. చిన్నారి చేతులకు కాలుబొటన వేళ్ళకు గాయాలయ్యాయి. మండల కేంద్రంలో విధుల్లో ఉండే విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యం వల్లే వలస కూలి కుటుంబంలోని



ఇద్దరు చిన్నారులు విద్యుత్ శాఖకు గురైనట్లు తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 200 కు పైగా వలస కుటుంబాలు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు మహారాష్ట్ర, రాజస్థాన్, గడ్చిరౌలి, సిరివంచ ఏరియాల నుండి పత్తి తీసేందుకు మండలంలో 12 గ్రామపంచాయతీల్లో దాదాపు 200 కుటుంబాలకు ఆయా గ్రామాల రైతులు తీసుకువచ్చి వసతి కల్పించారు. రాంపూర్ గ్రామంలో జరిగిన ఘటనపై విద్యుత్ శాఖ అధికారులను వివరణ కోరినప్పటికీ తమకేమీ తెలియదని మాట దాటవేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. వలస కూలీల గుడారాలకు అక్రమ విద్యుత్ కనెక్షన్ల ఇవ్వడం కూలీలను తీసుకువచ్చిన కొందరు రైతులతో విద్యుత్ శాఖ అధికారులు బేరా సారాలు నడిపి చేతివాటానికి పాల్పడినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదంతా మండల విద్యుత్ శాఖ అధికారుల కనుసన్న లోనే నడిచిందనె విషయం మండలంలో చర్చనీయాంశంగా మారింది. దీంతో అక్రమ కనెక్షన్ల తో లక్షల యూనిట్ల విద్యుత్ ఆదాయానికి గండి పడిందని తెలుస్తోంది.

**మంచిర్యాల జిల్లా విద్యుత్ శాఖ రాజన్న వివరణ..**

భీమిని మండలంలోని రాంపూర్ గ్రామంలో సోమవారం సాయంత్రం వలస కుటుంబంలోని ఇద్దరు చిన్నారులకు విద్యుత్ షాక్ తగిలిందని విషయంపై ఫోన్‌లో సంప్రదించగా ఈ విషయం ఇప్పటివరకు తన దృష్టికి రాలేదన్నారు. విషయంపై సమాచారం తెలుసుకొని బాధ్యులపై చర్యలు తీసుకుంటామ న్నారు. వలస కూలీల గుడారాలకు అక్రమంగా విద్యుత్ కనెక్షన్ల వ్యవహారాన్ని ఏఈతో మాట్లాడి విషయం తెలుసుకుంటానని సమాధానం ఇచ్చారు.

### పదవ తరగతి

# పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

### ఎంఈఓ విజయ్ కుమార్

**జన్నారం, మార్చి 11 (ప్రభాత సమాచారం)**



ఈనెల 14వ తారీకు నుండి జరిగే పదవ తరగతి పరీక్షలకు జన్నారం మండలంలో మూడు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని మండల విద్యాధికారి విజయ్ కుమార్ అన్నారు జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల బాలుర జన్నారం (191)మంది విద్యార్థులు, జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల బాలికలు జన్నారం (200)మంది విద్యార్థులు) లిటిల్ హాండ్స్ ఉన్నత పాటశాల (260)మంది విద్యార్థులకు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల బాలురకు డి చిన్నయ్య చీఫ్ సూ పరిండెంట్‌గా ఓం ప్రకాశ్ డిపార్ట్ మెంటల్ అధికారిగా జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల బాలికలకు జి.రామన్న, చీఫ్ సూపరిండెంట్, గా ఆర్. తులసిపతి డిపార్ట్ మెంటల్ అధికారిగా, లిటిల్ హాన్స్ ఉన్నత పాఠశాలకు బి చిన్న నర్సయ్య చీఫ్ సూపరిండెంట్ గా వి. సరేందర్ డిపార్ట్ మెంటల్ అధికారిగా, నియుమించడం జరిగిందని ఆయన అన్నారు 30 మంది ఇన్విజి లేటర్ లను నియమించడం జరిగిందని పరీక్షా కేంద్రాలలో మాలిక వసతులైన బెంచీలు, ప్యాన్లు, మంచినీటి సౌకర్యం మరుగుదొడ్లు ఏ ర్పాట్లు చేయడం జరిగిందన్నారు.

# అట్రాసిటీ బాధితులకు సత్వర న్యాయం

**ఆసిఫాబాద్, మార్చి 11 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో అట్రాసిటీ బాధితులకు సత్వరమే న్యాయం, పరిహారం అందజేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ హరిత అన్నారు. సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశానికి పోలీసు, రెవెన్యూ, ఎస్సీ సంక్షేమ, శిశు సంక్షేమ, డీవీఎంసీ సభ్యులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ బాధిత కుటుంబాలకు సత్వరమే న్యాయం, పరిహారం అందజేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించార. 2025 సంవత్సరంలో 31 కేసులు నమోదు అయ్యాయని చెప్పారు. 2026 సంవత్సరంలో ఇప్పటి వరకు ఆసిఫాబాద్ డివిజన్‌లో మూడు, కాగజ్‌నగర్ డివిజన్ లో మూడు కేసులు నమోదు అయ్యాయని వివరించారు. వాటిని త్వరగా విచారించి నిందితులకు చట్టపరంగా శిక్షలు పడేలా



చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి నెల 30వ తేదీన ప్రతి మండలంలో పౌర హక్కుల రోజు కార్యక్రమం మండల స్థాయి అధికారులు చర్యలు తీసుకుంటామని గ్రామీణాభివృద్ధి అధికారి తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎస్సీ అభివృద్ధి అధికారి అశోక్, దత్తారావు, సీఐ బాలాజీ వరప్రసాద్, డీవీఎంసీ సభ్యులు కేశవరావు, అర్జు, గంగుబాయి, అశోక్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరాయపేటలో రీడింగ్ రూమ్ ఏర్పాటు

**జన్నారం, మార్చి 11 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండలంలోని సింగరాయపేట్ ప్రాథమిక పాఠశాల యందు పూర్వ ప్రాథమిక విద్య ప్లే కమ్ రీడింగ్ కార్నర్ గదిని తపాలాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తిరుపతి బుధవారం ప్రారంభించారు. విద్యార్థులకి రీడింగ్ రూమ్ చాలా బాగా ఉపయోగడుతుందని విద్యార్థులంతా చక్కగా వినియోగించుకోవాలని ఆయన అన్నారు కార్యక్రమంలో తపాలాపూర్ కాంప్లెక్స్ హెచ్‌ఎం దుంపల తిరుపతి, సిఆర్‌పి రవి, గ్రామ సర్పంచ్ రజిత, ఉపసర్పంచ్ వరలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు శిరీష, పద్మ పాల్గొన్నారు.





### విద్యార్థులు పరీక్షలపై

# భయం వీడాలి

**ఆసిఫాబాద్, మార్చి 11 (ప్రభాత సమాచారం)**

విద్యార్థులు పరీక్షలపై భయం వీడి, ప్రశాంతంగా రాయాలని ఏఎస్పీ చిత్తరంజన్ అన్నారు. ఆసిఫాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో పోలీసులు మీ కోసం కార్యక్రమంలో భాగంగా బుధవారం పదో తరగతి విద్యార్థులకు పరీక్షల సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం సంవత్సరం పొడువునా ఇంత చదివామన్నది కాదు పరీక్షలో ఆ మూడు గంటల్లో మనం ఎంత రాశామన్నది చాలా ముఖ్యమని అన్నారు. పదో తరగతి పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు ఏ విధంగా పరీక్షలకు సిద్ధమవ్వాలో దిశా నిర్దేశం చేశారు. పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సీఐ బాలాజీ వరప్రసాద్, ఎస్సై కమలాకర్ పాల్గొన్నారు. వాంకిడి మండలంలో పదో తరగతి విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా పరీక్షలకు సిద్ధం కావాలని ఏఎస్పీ చిత్తరంజన్ అన్నారు. పోలీసులు మీ కోసం కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని పదో తరగతి విద్యార్థులు పరీక్షా సమాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు విద్యార్థుల జీవితంలో ఒక ముఖ్యమైన మైలురాయని అన్నారు. ఈ దశలో కష్ట పడి చదివితే భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదగానికి ఇది బలమైన పునాధి అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో సీఐ సత్యనారాయణ, ఎస్సై మహేందర్, శివచరణ్‌కుమార్, ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. రెబ్బెన మండలంలో.. పరీక్షల సమయంలో విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురి కాకూడదని ఏఎస్పీ చిత్తరంజన్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పోలీసులు మీ కోసం కార్యక్రమంలో భాగంగా పరీక్షా సమాగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీఐ సంజయ్, ఎస్సై వెంకటకృష్ణ, ప్రధానోపాధ్యాయుడు చైతన్యలతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చదువుకుంటేనే సమాజంలో ఉన్నత స్థానం

### అసిస్టెంట్ లేబర్ కమిషనర్ నితిన్ రెడ్డి

**నిర్మల్, మార్చి 11 (ప్రభాత సమాచారం)**

విద్యారంగంలో తీవ్ర పోటీ నెలకొన్న నేపథ్యంలో ప్రతి విద్యార్థి బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ అధికారి ముత్యంరెడ్డి అన్నారు. బుధవారం నిర్మల్ పట్టణంలోని వాసవి ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు కెరీర్ గౌడ్స్ పై అవగాహన కల్పించారు. పదవ తరగతి విద్యార్థిలకు ఎంతో కీలకమైందని గుర్తు చేశారు. పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో వాసవి విద్యాసంస్థల సెక్రటరీ జగదీష్ రెడ్డి, కరాస్పాండెంట్ పోతారెడ్డి, అడ్వయిజర్ మోహన్ రెడ్డి, లేబర్ అసిస్టెంట్ కమీషనర్ ముత్యంరెడ్డి, ప్రిన్సిపాల్స్ రాజ్ కుమార్, శ్రీనివాస్ శెట్టి, శైల జాయ్ సన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## భూసార పరీక్షలు చేయించాలి

**బెల్లంపల్లి, మార్చి 11 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్, పంటలు సాగు చేస్తున్న రైతులు తప్పనిసరిగా మట్టి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. బెల్లంపల్లి మండలం కన్నాల రైతు వేదికలో రైతులకు అవగాహన కల్పించారు. మామిడి తోటల సాగు ద్వారా స్థిరమైన ఆదాయం పొందవచ్చని, రైతులు తోటల పెంపకానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

## 14 లోపు ప్రొఫెషనల్ టాక్స్ చెల్లించాలి



**జన్నారం, మార్చి 11 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలు ఉపాధ్యాయులకు ప్రొఫెషనల్ టాక్స్ ను చెల్లించాలని మండల విద్యాధికారి విజయ్ కుమార్ పేర్కొన్నారు. మండల విద్యా వనరుల కేంద్రంలో ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 14 లోపు ట్యాక్సీ చెల్లించి కార్యాలయంలో అందజేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రైవేట్ విద్యా సంస్థల కరస్పాండెంట్లో మధుసూదన్ శ్రీనివాస్, సతీష్ గౌడ్, రవీందర్ కస్తూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బావిలో పడి వృద్ధురాలి మృతి

**జన్నారం, మార్చి 11 (ప్రభాత సమాచారం)**
కలమడుగు గ్రామానికి చెందిన 65 ఏళ్ల జక్కుల ఐలవ్వ తన వ్యవసాయ బావిలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందారు. విద్యుత్ మోటార్ ఆన్ చేసినా నీరు రాకపోవడంతో, బావిలోకి దిగి నీరు పోస్తుండగా కాలుజారి లోపల పడిపోయారు. మృతురాలి కుమారుడు భూమన్న ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనపై హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ వివరాలు వెల్లడించారు.

## వడదెబ్బతో వ్యక్తి మృతి



**లక్షెట్టిపేట, మార్చి 11 (ప్రభాత సమాచారం)**
లక్షెట్టిపేట పట్టణానికి చెందిన లకావత్ గణేష్ (46) వడదెబ్బతో మృతి చెందినట్లు ఏఎస్ఐ అన్వర్ తెలిపారు. ఇంటి నుంచి బయటకు వెళ్లిన గణేష్ ఇటిక్యాల చెరువు వద్ద అపస్మారక స్థితిలో పడి ఉండగా, స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. గణేష్ బహిరంగ మలవిసర్జనకు చెరువు వద్దకు వెళ్లి, వడదెబ్బ కారణంగా మృతి చెందినట్లు ఏఎస్ఐ వెల్లడించారు. ఈ ఘటనతో పట్టణంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# సెమినార్‌ను విజయవంతం చేయాలి

**జన్నారం, మార్చి 11 (ప్రభాత సమాచారం)**
ట్రంపు,మోడీ చేసుకున్న ఒప్పందాలు భారతదేశానికి వచ్చే ప్రమాదాలు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు,అమలుకై పోరాటాలు అనే అంశాలపై 15/3/2026 రోజున మంచిర్యాల జిల్లా కేంద్రంలో జూవీ అధ్వర్యంలో సెమినార్ నిర్వహించడం జరుగుతుందని కొండ గొర్ల లింగన్న అన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కామ్రేడ్ బి వి. రాఘవులు జూవీ పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ జాన్ వెస్లీ జూవీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తోపాటు బండారి రవికుమార్ జూవీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు. పైళ్ల ఆశయ్య రాష్ట్ర కమిటీ సభ్యులు హాజరు కావడం జరుగుతుంది. కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పార్టీ,ప్రజాసంఘాల శ్రేణులకు జూవీ జన్నారం మండల కమిటీ పిలుపునిచ్చింది ఒకవైపు యుద్ధం,మరో వైపు ట్రంప్ మోడీ ఒప్పందాలు భారత దేశ భవిష్యత్తును అంధకారంలో పడేస్తున్నాయి.వీటిని త్రిప్పి కొట్టుట కోసం రాబోయే కాలంలో ప్రజా ఉద్యమాలు నిర్మించాలని కేంద్రాన్ని మూడోసారి



అధికారంలోకి వచ్చి పరిపాలన చేస్తున్న బిజెపి మోడీ ప్రభుత్వం భారతదేశాన్ని అమెరికా సామ్రాజ్యవాదానికి తాకట్టు పెట్టే విధంగా ఇటీవల కాలంలో ట్రంప్ తో ఒప్పందాలు చేసుకోవడం జరిగింది.చేసుకున్న ఒప్పందాలు అమలు జరుగుతే భారతదేశం అమెరికా సామ్రాజ్యవాదానికి బందిగా చిక్కిపోవాల్సి వస్తుందని.దేశభక్తి పేరుతో జపం చేస్తున్న బిజెపి, ఆర్ఎస్ఎస్ అమెరికాకు భారతదేశాన్ని తాకట్టు పెట్టే విధానాలు చేసుకోవడం సిగ్గుచేటు వెంటనే విరమించుకోవాలని జూవీ డిమాండ్ చేస్తుంది అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. రెండున్నర సంవత్సరాలు పూర్తయిన ఇచ్చిన హామీలను అమలు జరపడం లేదు.కేవలం మాటలతో కాలం గడపడం జరుగుతుంది.ఎంతో ఆశతో కాంగ్రెస్కు ఓట్లు వేసి అధికారం కట్టబెట్టిన ప్రజల ఆశలను అడియాశలు చేయడం జరిగింది.మంచిర్యాల జిల్లాలో అనేక సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు.జిల్లా ప్రజలు నిత్యం ఆందోళన, పోరాటాలు చేయవలసి వస్తుంది.కానీ ప్రభుత్వానికి చలణం రావడం లేదు. ఇచ్చిన హామీల అమలు కోసం పోరాటాలు చేయాలని ఈ సందర్భంగా చర్చించడం జరుగుతుందని అన్నారుకార్యక్రమంలో కొండగొర్ల లింగన్న జూవీ జన్నారం మండల కార్యదర్శి,షాఖ అబ్దుల్లా, ఒడిపెల్లి చంద్రన్న,దుర్గం దుర్గ ప్రసాద్, తొడసం గంగు పటేల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతను పాటించాలి



**ఆసిఫాబాద్, మార్చి 11 (ప్రభాత సమాచారం)**
ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య స్పెషల్ డ్రైవ్‌లో మున్సిపల్ చైర్మన్ మెంగ్రే ఆకాష్ పాల్గొన్నారు. పట్టణంలోని 4వ వార్డులో బుధవారం నిర్వహించిన పారిశుద్ధ్య కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు రోడ్లపై, నాళాల్లో చెత్త వేయకుండా చెత్త బండిలో వేయాలని సూచించారు. ప్రజల సహకారంతో ఆసిఫాబాద్ మున్సిపాలిటీని తెలంగాణ రాష్ట్రంలో పారిశుద్ధ్యంలో ముందంజలో నిలిపేందుకు అందరూ సహకరించాలని కోరారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుదామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ గజానంద్, 4వ వార్డు కౌన్సిలర్ బాలకృష్ణ, 6వ వార్డు కౌన్సిలర్ చిలువేరు వెంకన్న, బీఆర్ఎస్ నాయకులు సాయి శ్రవణ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థుల భోజన నాణ్యతపై సర్పంచ్ పరిశీలన

**వాంకిడి, మార్చి 11 (ప్రభాత సమాచారం)**
మండలంలోని బంబార గ్రామపంచాయతీ సర్పంచ్ బెండరే కృష్ణాజీ బుధవారం స్థానిక ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి నాణ్యతపై ఆరా తీశారు. భోజనం శుభ్రంగా, పోషకాహారంతో ఉండేలా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. అలాగే పాఠశాలలో విద్యార్థుల చదువు, వసతి సదుపాయాలపై కూడా సమీక్ష నిర్వహించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ప్రోత్సహించారు. అవసరమైన సదుపాయాలపై అధికారులు దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఒకరి మృతికి కారణమైన వ్యక్తి అరెస్ట్

**జైనథ్, మార్చి 11 (ప్రభాత సమాచారం)**
గత ఏడాది నవంబర్ 5న బేల గణేష్ గార్డెన్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో బావ శ్రీకాంత్ (25) మరణానికి కారణమైన అంకత్ గణేష్ ను పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. లాండ సాంగ్వి గ్రామానికి చెందిన నిందితుడు మద్యం తాగి నిర్లక్ష్యంగా వాహనం నడిపినట్లు జైనథ్ సీఐ శ్రావణ్ తెలిపారు. బాధితుడి తండ్రి ఫిర్యాదుతో బేల పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు.

### గ్రామ పంచాయతీ వాహనాన్ని

# ప్రైవేటు పనులకు వాడుతున్న వారిపై చర్యలు



**ఆసిఫాబాద్, మార్చి 11 (ప్రభాత సమాచారం)**
మండలం ఈదులవాడ గ్రామపంచాయతీ ట్రాక్టర్‌ను ప్రైవేటు పనులకు వాడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. గ్రామంలో చెత్త తొలగింపు తదితర గ్రామపంచాయతీ పనుల కోసం వినియోగించాల్సిన ట్రాక్టర్‌ను ప్రైవేట్ వ్యక్తుల పశువుల కొట్టాన్ని తరలించేందుకు ఉపయోగిస్తున్నట్లు ఆరోపించారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్థులు ట్రాక్టర్‌ను ఆపి ప్రశ్నించారు. గత 15 రోజుల క్రితం నాళాల్లో తొలగించిన పూడికను ఇప్పటివరకు ఎత్తకుండా వదిలిపెట్టి, ప్రైవేట్ వ్యక్తుల పనుల కోసం ట్రాక్టర్‌ను వాడటం ఎంతవరకు సమంజసం అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌ను ప్రైవేట్ పనుల కోసం వాడుతున్న కార్యదర్శి, సర్పంచ్, ఉప సర్పంచ్‌లపై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. ఈ సంఘటనపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# లెండిజాల గ్రామస్థుల ఆదర్శం : పెళ్లిళ్లలో కట్న, కానుకలు నిషేదం

**జైనూర్, మార్చి 11 (ప్రభాత సమాచారం)**
నేటి రోజుల్లో పేద కుటుంబాలకు పెళ్లిళ్లు పెనుభారంగా మారుతున్నాయి. ఉన్న ఆస్తులను అమ్ముకుని, అప్పులు చేసి పెళ్లిళ్లకు తిప్పలు పడుతున్న వారందరికీ లెండిజాల గ్రామం ఆదర్శంగా నిలుస్తుంది. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం లెండిజాల గ్రామస్థులు తాజాగా గ్రామంలో కట్న, కానుకలను నిషేదిస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఇకపై గ్రామంలో జరిగే పెళ్లిళ్లలో కట్నాలు, కానుకలు ఇచ్చిపుచ్చుకోవడాన్ని పూర్తిగా నిషేధిస్తూ బుధవారం లెండిజాల రాయ్ సెంటర్‌లో సార్మేడి మెస్రం బాధిరావు పటేల్, గ్రామ ముఖ్యుడు మెస్రం పాలక్‌రావు దేవరి అధ్యక్షతన గ్రామ సమావేశంలో తీర్మానించారు. పెళ్లిళ్లలో కట్నాలు, కానుకల పేరుతో కుటుంబాలపై పడుతున్న ఆర్థిక భారం తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా గ్రామంలో ఎవరి కుటుంబంలో పెళ్లి శుభాకార్యం జరిగినా ఊరు మొత్తం కలిసి సహకరించాలని నిర్ణయించడం విశేషం. ఇందుకోసం ప్రతి కుటుంబం రూ.400 చొప్పున చందా రూపంలో సేకరించి, పెళ్లి జరుపుకునే కుటుంబానికి ఆర్థిక సహాయం అందించే విధానాన్ని ప్రారంభించారు. ఈ ఏడాది గ్రామంలో మొదటి పెళ్లి జరుపుకుంటున్న మెస్రం జైతు కుటుంబానికి సేకరించిన నిధిని గ్రామస్థులు అందజేశారు. పెళ్లిళ్లలో అనవసర ఖర్చులు తగ్గి పేద కుటుంబాలకు ఇది ఉపశమనం కలిగిస్తుందని గ్రామ పెద్దలు తెలిపారు.








## ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక

# కార్యక్రమాన్ని బాధ్యతగా కొనసాగించాలి

### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**లక్ష్మణచందా, మార్చి 11 (ప్రభాత సమాచారం)**
ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని బాధ్యతగా కొనసాగించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, లక్ష్మణచందా మండలం పొట్టపల్లి (కె) గ్రామంలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. స్థానికులతో కలిసి చీపురుతో పరిసరాలు శుభ్రం చేశారు. కొడవలితో పిచ్చి మొక్కలను తొలగించారు. ప్రతిరోజు బాధ్యతగా ప్రజలంతా తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం గ్రామస్తులతో కలెక్టర్ మాట్లాడుతూ, 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాలలో గ్రామస్తులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల వ్యాధులు రాకుండా ఉంటాయని తెలిపారు. అర్హత ఉన్న మహిళలందరూ మహిళా సంఘాల్లో చేరి, తద్వారా లభించే రుణాల వల్ల ఆర్థికంగా ఎదగాలని పేర్కొన్నారు. 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా, గ్రామస్తులకు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆసక్తి ఉన్న మహిళా సంఘాల సభ్యులకు వివిధ వస్తువుల తయారీలో శిక్షణను ఇప్పించి, మార్కెటింగ్ చేసుకునే విధంగా ప్రోత్సహిస్తామని అన్నారు. గ్రామస్తులు ఎవరూ కూడా తమ పిల్లలకు నిర్ణీత వయసు దాటనిదే వివాహాలు చేయరాదని సూచించారు. ఆ తర్వాత, నర్సరీలో పెంచుతున్న మొక్కలను పరిశీలించారు. ప్రతిరోజు సమయం ప్రకారం మొక్కలకు నీటిని అందిస్తూ, మొక్కలను సరిగ్గా పెంచాలని పేర్కొన్నారు. మొక్కల పెంపకం కు సంబంధించి రిజిస్టర్ పరిశీలించారు. సమీపంలోనే గల మండల ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి, రోజు పాఠశాలకు రావాలని చెప్పారు. బోర్డుపై రాసిన అక్షరాలను వారితో చదివిపించారు. పిల్లలకు ప్రతిరోజు మెనూ ప్రకారం మంచి ఆహారాన్ని అందించాలన్నారు. చిన్నారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. పాఠశాల మరమ్మత్తుల విషయమై ఉపాధ్యాయులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిపిఓ శ్రీనివాస్, డీఈఓ భోజన్న, జెడ్పి సిఈఓ శంకర్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ సందీప్, తహసిల్దార్ సరిత, ఎంపీడీవో రాధా రాథోడ్, గ్రామ సర్పంచ్ ముఖేష్, పంచాయతీ కార్యదర్శి ప్రియాంక, ఇతర అధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

---

## కాంగ్రెస్ పార్టీలో

# ఉగాది జోష్..!

## నేతల్లో పదవుల ఉత్కంఠ




■ హస్తం నేతలకు పండగ గిఫ్ట్ ■ ఉమ్మడి జిల్లాలో నామినేటెడ్ పదవుల సందడి! ■ రేవంత్ మార్క్ 'బొనాంజా'
■ కార్పొరేషన్ చైర్మన్ పీఠం ఎవరికి? ■ అధిష్టానం ప్రసన్నం కోసం పైరవీల పర్వం.. ■ ఆదిలాబాద్ సీనియర్ల క్యూ
■ మూడేళ్ల పదవీ కాలం.. 3వారాల గడువు! ■ జిల్లా పదవుల నుంచి స్టేట్ కార్పొరేషన్ల దాకా ■ రేసులో ఉమ్మడి జిల్లా హేమాహేమీలు!

**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తల్లో ఉగాది ఆశలు పెరుగుతున్నాయి. పండగలోపు అధికార పార్టీకి సంబంధించిన పార్టీ పదవులతో పాటు నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌లు ప్రకటించారు. సరిగ్గా మూడు వారాలు సమయం మాత్రమే మిగిలి ఉండగా.. ఉగాది బొనాంజా ఎవరిని వరిస్తుందోనన్న ఉత్కంఠ కాంగ్రెస్ ముఖ్య నేతల్లో నెలకొంది.**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తల్లో ఉగాది ఆశలు పెరుగుతున్నాయి. ఈనెల మూడో వారంలో ఉగాది పండగ వస్తున్న నేపథ్యంలో పండగలోపు అధికార పార్టీకి సంబంధించిన పార్టీ పదవులతో పాటు నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌లు ప్రక టించారు. సరిగ్గా మూడు వారాలు సమయం మాత్రమే మిగిలి ఉండగా.. ఉగాది బొనాంజా ఎవరిని వరిస్తుందోనన్న ఉత్కంఠ కాంగ్రెస్ ముఖ్య నేతల్లో నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటిపోగా... మిగిలిన మూడేళ్ల వ్యవధిలో అధికార పదవులు అనుభవించాలన్న ఆశ కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు పెరుగుతున్నది. దీంతో పదవుల కోసం ప్రయత్నాలు మొదలు పెట్టిన కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు అధిష్టానం ముఖ్యనేతలను, మంత్రులను, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులను, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలను ప్రసన్న చేసుకునే పనిలో పడుతున్నారు.

**కార్పొరేషన్ పదవులపై సీనియర్ల ఆశలు..**

రాష్ట్రస్థాయిలో కార్పొరేషన్ పదవులను ఎలాగైనా సాధించాలన్న ఆలోచనతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ముఖ్య నేతలు ప్రయత్నాలు మొద లుపెట్టారు. ఇప్పటిదాకా ప్రభుత్వం ఏర్పడిన నుంచి రాష్ట్రస్థాయి కార్పొరేషన్ పదవులు జిల్లాకు పెద్దగా ఇవ్వలేదు. పక్కనే ఉన్న నిజామాబాద్ జిల్లాలో ఐదు కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇవ్వగా... ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సంబం ధించి తూర్పు ప్రాంతానికి చెందిన జనక్ ప్రసాద్ ఒక్కరికి మాత్రమే రాష్ట్ర కేబినెట్ హోదా ఉన్న కనీస వేతనాల బోర్డు చైర్మన్ పదవిని ఇచ్చారు. అది కూడా సింగరేణి కార్మిక కోటాలో వచ్చిన పదవిగా చెబుతున్నారు. అంతకుమించి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అనేకమంది సీనియర్ నేతలు ఉన్నప్పటికీ అవకాశం ఇవ్వలేదు. తాజాగా ఉగాది లోపు అన్ని నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తామని పార్టీ అధిష్టానం ప్రకటించిన నేపథ్యంలో జిల్లా నుంచి పలువురు సీనియర్లు పదవులపై ఆశలు పెంచుకుంటున్నారు. నిర్మల్ జిల్లా నుంచి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీహరి రావు, మాజీ మంత్రులు వేణుగోపాల చారి, ఇంద్రకరణ్ రెడ్డి, ముధోల్ నియోజకవర్గం నుంచి నారాయణరావు పటేల్, బోథ్ నియోజకవర్గం నుంచి ఆడే గజేందర్, ఆదిలాబాద్ నుంచి శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఖానాపూర్ నుంచి రేఖా నాయక్, తూర్పు జిల్లాకు సంబంధించి బెల్లంపల్లి కి చెందిన సూరిబాబు, ఆసిఫాబాద్ నుంచి శ్యామ్ నాయక్, విశ్వ ప్రసాద్ తదితరులు పదవులు ఆశిస్తున్నారు.

**జిల్లా స్థాయిలో...**

రాష్ట్రస్థాయిలో కార్పొరేషన్ పదవులుదక్కే అవకాశం తక్కువగా ఉండడంతో.. జిల్లా స్థాయిలో జోనల్ స్థాయిలో పదవులు దక్కించుకునేందుకు కూడా పలు వురు నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. నామినేటెడ్ పదవులతో పాటు పార్టీ జిల్లా కార్యవర్గాల లో చోటు దక్కించుకునేందుకు పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రయత్నాలు ప్రారంభించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవులను మాత్రమే ఖరారు చేసిన అధిష్టానం జిల్లా ప్రధాన కార్యదర్శిలు ఉపాధ్యక్షులు సహా అనేక పదవులు అనుబంధ సంఘాల కార్యవర్గాలను ఇంకా ఖరారు చేయలేదు.ఆ పదవులపై కూడా ఉమ్మడి జిల్లాకు చెందిన నాయకులు కార్యకర్తలు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.

---

# ఎల్లంపల్లి వద్ద ముర్రెల్ క్లస్టర్

### అంతర్జాతీయ స్థాయిలో మత్స్య సంపదకు కేంద్రంగా గుడిపేట
### రూ.2.5 కోట్లతో 30 ఎకరాల్లో ముర్రెల్ చేపల పెంపకం

**మంచిర్యాల, మార్చి 11 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుడిపేట వద్ద గల ఎల్లంపల్లి ప్రాజెక్ట్ సమీపంలో ముర్రెల్ క్లస్టర్ ప్రాజెక్టుకు వేదిక కానుంది. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన(పీఎంఎంఎస్) కింద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనల మేరకు గుడిపేటలో ముర్రెల్ చేపల ఉత్పత్తి, సంరక్షణ కేంద్రం ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ లభించింది. ఈ మేరకు కేంద్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ ఎల్లంపల్లి ప్రాజెక్ట్ వద్ద రూ. 2.5 కోట్లతో ముర్రెల్ క్లస్టర్ ఏర్పాటుకు కేంద్రం ఆమోదం లభిం చినట్లు వివరించారు. ముర్రెల్ చేప అంటే రాష్ట్ర చేప కాగా దీనినే బొమ్మె, కొరమీను, కొర్రమట్ట, మట్టగిడసగా పిలుస్తూ ఉంటారు. మత్స్యశాఖకు ఇంకా అందని స్థలం మంచిర్యాల జిల్లా గుడిపేట శివారులో ఎల్లంపల్లి ప్రాజెక్ట్ వద్ద ముర్రెల్ క్లస్టర్ కోసం ఇంకా స్థలం మంజూరు పత్రాలు అందలేదు. ఇప్పటికే 85 ఎకరాల స్థలాన్ని ఎంపిక చేయగా ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ శాఖ ద్వారా మత్స్య శాఖకు స్థలాన్ని అప్పగించాల్సి ఉన్నా ఇంకా ఎలాంటి అనుమతులు, పత్రాలు అందలేదు. ఎంపిక చేసిన 85 ఎకరాల్లో 30 ఎకరాల్లో ముర్రెల్ క్లస్టర్ ఏర్పాటు జరగనుండగా కేంద్ర ప్రభుత్వ సహకారంతో ముర్రెల్ చేపల పెంపకం, సంరక్షణ చేపట్టను న్నారు. ముర్రెల్ క్లస్టర్ ఏర్పాటుతో మత్స్యకారులకు, మహిళా స్వయం సహాయ సంఘాలకు లబ్ధిచే కూరనుండగా ఆర్థికాభివృద్ధి దిశగా ముందుకు సాగనున్నారు. మంచిర్యాల ముర్రెల్ క్లస్టర్ రాష్ట్ర, దేశానికి తలమానికంగా నిలవబోనుంది.





# చైతూ 'వృషకర్మ' గ్లింప్స్..



యువ సామ్రాట్ నాగచైతన్య లీడ్ రోల్ లో తెరకెక్కుతున్న లేటెస్ట్ మూవీ వృషకర్మపై సినీ ప్రియుల్లో ఇంట్రెస్ట్ రోజురోజుకూ పెరుగుతోంది. రీసెంట్ గా మేకర్స్ రిలీజ్ చేసిన గ్లింప్స్.. సినిమాపై ఉన్న అంచనాలను మరింత పెంచింది. హారర్ థ్రిల్లర్ కు సోషియో ఫాంటసీ అంశాలను యాడ్ చేస్తూ రూపొందుతున్న సినిమా విజువల్ వండర్ గా కూడా ఆకట్టుకుంటుందని గ్లింప్స్ క్లారిటీ ఇచ్చింది. అయితే గ్లింప్స్ కు మంచి రెస్పాన్స్ వస్తోంది. అన్ని సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్ లో ఫుల్ గా ట్రెండ్ అవుతోంది. రిలీజ్ అయ్యి ఐదు రోజులు అవుతున్నా ఇప్పటికే టాప్ ట్రెండింగ్ లోనే ఉండడం విశేషం. ఈసారి నాగ చైతన్య మరో బ్లాక్ బస్టర్ హిట్ సాధిస్తారని ఫ్యాన్స్ కామెంట్లు పెడుతున్నారు. ఆయనకు కెరీర్ లో వృషకర్మ ఒక స్పెషల్ మూవీగా నిలుస్తుందని అంచనా వేస్తున్నారు.ఇక గ్లింప్స్ కు వస్తున్న రెస్పాన్స్ ప్రత్యేకంగా చూపిస్తూ మేకర్స్ తాజాగా స్పెషల్ వీడియో విడుదల చేశారు. "వృషకర్మ గ్లింప్స్ కు వచ్చిన స్పందన.. షాక్ కు గురి చేస్తోంది.. ఆశ్చర్యం కలిగిస్తోంది.. ఆ రెస్పాన్సులు అన్నింటినీ చూడండి" అంటూ నటీనటులు, సినీ విమర్శకులు, ప్రముఖుల అభిప్రాయాలను వీడియో రూపంలో షేర్ చేశారు. ప్రస్తుతం ఆ వీడియో కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయితే సినిమాలో నాగ చైతన్య సరసన మీనాక్షి చౌదరీ హీరోయిన్ గా నటిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై బీవీఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. కార్తీక్ వర్మ దండు దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా ప్రకటించినప్పటి నుంచి ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన ఆసక్తి కనిపిస్తుందనే చెప్పాలి.అదే సమయంలో గ్లింప్స్ లో మొదటి ఫ్రేమ్ నుంచే ఒక మిస్టీరియస్ క్లైమేట్ సృష్టించారు మేకర్స్. చీకటి సన్నివేశాలు, భయానక నేపథ్య సంగీతం, అర్థం కాని సంఘటనలు కలిసి వచ్చి ప్రేక్షకుల్లో ఉత్కంఠ పెంచేలా ఉన్నాయి. ముఖ్యంగా నాగ చైతన్య పాత్ర సినిమా చాలా సీరియస్ గా, ఇంటెన్స్ గా కనిపిస్తోంది. నెవ్వర్ బిఫోర్ అనేలా సినిమాలో కనిపించనున్నారని క్లియర్ గా తెలుస్తోంది. కథలో గ్రామీణ నేపథ్యంలో జరిగే కొన్ని రహస్య ఘటనలు ప్రధానంగా ఉండే అవకాశం ఉందని వినికిడి. గ్రామంలో జరుగుతున్న ఘటనలు, వాటి వెనుక దాగి ఉన్న అజ్ఞాత శక్తులు, వాటిని ఎదుర్కొనే హీరో జర్నీ కీలక భాగంగా ఉండొచ్చని అర్థమవుతోంది. హారర్ అంశాలతో పాటు ఒక సోషల్ మెసేజ్ కథలో భాగమై ఉండొచ్చని సమాచారం. గ్లింప్స్ లోని విజువల్స్, టెక్నికల్ వాల్యూస్, బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ ద్వారా మూవీ మంచి సినిమాటిక్ ఎక్స్పీరియన్స్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. మరి వృషకర్మ చిత్రం ఎలాంటి హిట్ అవుతుందో వేచి చూడాలి.

# స్టార్ హీరోలకు తాప్సీ మద్దతు

బాలీవుడ్‌లో ఇప్పుడు స్టార్ హీరోల పారితోషికాల కంటే వారి వెంట ఉండే సిబ్బంది ఖర్చులే నిర్మాతలకు పెద్ద తలనొప్పిగా మారాయి. మేకప్, హెయిర్ స్టైలిస్ట్, పర్సనల్ అసిస్టెంట్స్ ఇలా ఒక్కొక్క హీరో వెంట భారీ టీమ్ ఉండటం వల్ల బడ్జెట్ తడిసి మోపెడవుతోందని చర్చ జరుగుతోంది. ఈ వివాదంపై టాలెంటెడ్ బ్యూటీ తాప్సీ పన్ను తనదైన శైలిలో స్పందించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. ప్రతి హీరో వెంట ఐదారుగురు మనుషులు ఉంటారనేది కేవలం ఒక అపోహ మాత్రమేనని తాప్సీ తేల్చి చెప్పారు. "నేను ఇండస్ట్రీలోని దిగ్గజాలైన షారుఖ్ ఖాన్, అక్షయ్ కుమార్, అమితాబ్ బచ్చన్ వంటి వారితో పనిచేశాను. ముఖ్యంగా షారుఖ్ సార్‌తో చేస్తున్నప్పుడు ఆయన చుట్టూ భారీగా మనుషులు ఉండటం నేను చూడలేదు. అంత పెద్ద స్టార్లే చాలా సింపుల్‌గా ఉంటారు. కాబట్టి, ప్రతి నటుడు ఇలాగే భారీ ఖర్చులతో ఉంటారని అనడం తప్పు" అని ఆమె చెప్పుకొచ్చారు.నటీనటుల వెంట ఉండే టీమ్ వల్ల బడ్జెట్ పెరుగుతోందని ఇంటర్వ్యూల్లో ఫిర్యాదు చేస్తున్న నిర్మాతలపై తాప్సీ సెటైర్లు వేశారు. "ఒకవైపు స్టార్ల టీమ్ వల్ల ఖర్చులు పెరుగుతున్నాయని నిర్మాతలు కంప్లైంట్ చేస్తున్నారు. కానీ, మళ్లీ అవే కండిషన్లు పెట్టే నటీనటులకే ఎందుకు అవకాశాలు ఇస్తున్నారు? వాళ్ళు అడిగింది ఇస్తూ.. బయటకు వచ్చి మాత్రం వాళ్లు ఎక్కువ అడుగుతున్నారని అనడం ఏంటి? ఇలాంటి పద్ధతి మార్చుకోవాలి లేదా ఫిర్యాదు చేయడం ఆపేయాలి. బయట ఇంటర్వ్యూల్లో చెప్పేది ఒకటి.. నిజ జీవితంలో చేసేది మరొకటి అయితే ప్రజలు దేన్ని నమ్మాలి?" అని ఆమె నిలదీశారు. అనురాగ్ కశ్యప్, కరణ్ జోహార్ వంటి దర్శకులు ఇప్పటికే ఈ 'ఎన్‌టూరాజ్' ఖర్చులపై పెదవి విరిచిన సంగతి తెలిసిందే. దీనిపై తాప్సీ స్పందిస్తూ.. సమస్య నిజంగా ఉంటే దాన్ని పని ఇచ్చే నిర్మాతలే పరిష్కరించాలని, కేవలం నటులను నిందించడం సరికాదని స్పష్టం చేశారు.



# 'డెకాయిట్'.. ప్రమోషన్స్ షురూ..

హీరో అడివి శేష్ నటిస్తున్న లేటెస్ట్ చిత్రం 'డెకాయిట్' ఇప్పటికే ప్రేక్షకుల్లో సాలిడ్ బజ్ క్రియేట్ చేసింది. ఈ సినిమాను పూర్తి యాక్షన్ డ్రామాగా మేకర్స్ రూపొందిస్తున్నారు. షానీల్ డియో డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమా నుంచి ఇప్పటికే రిలీజ్ అయిన ప్రమోషనల్ కంటెంట్‌కు పాజిటివ్ రెస్పాన్స్ దక్కింది. ఇక ఈ సినిమా షూటింగ్ గురించి మేకర్స్ ఓ సాలిడ్ అప్డేట్ ఇచ్చారు.'డెకాయిట్' చిత్ర షూటింగ్ ముగిసిందని మేకర్స్ తెలిపారు. ఇక పోస్ట్ ప్రొడక్షన్ పనులను శరవేగంగా పూర్తిచేసి చిత్ర ప్రమోషన్స్‌ను మొదలుపెట్టేందుకు చిత్ర యూనిట్ రెడీ అవుతోంది. ఈ సినిమాలో అడివి శేష్ పర్ఫార్మెన్స్‌తో ఆకట్టుకుంటాడని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు.అందాల భామ మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు అనురాగ్ కశ్యప్, ప్రకాష్ రాజ్, సునీల్ తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని వేసవి కానుకగా ఏప్రిల్ 10న గ్రాండ్ రిలీజ్‌కు రెడీ చేస్తున్నారు

# ప్రజా ప్రతినిధుల శిక్షణ కార్యక్రమానికి తగిన ఏర్పాట్లు చేయాలి

## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్, మార్చి 11 (ప్రభాత సమాచారం)**
"ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంపై రేపు, ప్రజా ప్రతినిధులకు ఏర్పాటు చేయనున్న అవగాహన కార్యక్రమానికి సంబంధించి తగిన ఏర్పాట్లను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. ప్రత్యేక ప్రణాళిక పై పట్టణంలోని తిరుమల గార్డెన్స్ లో రేపు సర్పంచ్ లకు, మున్సిపల్ కౌన్సిలర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపాలిటీలవారీగా కౌన్సిలర్లకు, మండలాల వారీగా సర్పంచ్ లకు సీటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమాన్ని నిర్ణిత సమయానికి ప్రారంభించి, సాఫీగా కొనసాగించాలన్నారు. సరైన లైటింగ్, సౌండ్ సిస్టం, ఎల్ఈడి తెరలు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశానికి హాజరైన వారికి ఎప్పటికప్పుడు త్రాగునీరు అందిస్తూ ఉండాలని పేర్కొన్నారు. మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండాలన్నారు. వాహనాలకు తగిన పార్కింగ్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. భోజనశాలను పరిశీలించారు. సమావేశానికి హాజరయ్యే వారికి, మంచి ఆహారం ఏర్పాటు చేయాలని తెలిపారు. ఏర్పాట్ల పరిశీలనలో అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, డిపిఓ శ్రీనివాస్, హార్టికల్చర్ అధికారి రమణ, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మొక్కలకు నీరు అందించాలి

**నిర్మల్, మార్చి 11 (ప్రభాత సమాచారం)**
నిర్మల్‌లోని దిమ్మదుర్తి నర్సరీని ఎంపీడీవో వెల్మ సుశీల్ రెడ్డి సందర్శించారు. గ్రామ పంచాయతీ నర్సరీలలోని మొక్కలకు క్రమం తప్పకుండా నీరు అందించాలని ఆయన అధికారులకు సూచించారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను స్వయంగా పరిశీలించారు. మొక్కల సంరక్షణలో నిర్లక్ష్యం వహించ వద్దని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మణ్, ఉప సర్పంచ్ నర్సయ్య, కార్యదర్శి గీతారాణి, ఎఫ్ఎ సుధాకర్ పాల్గొన్నారు. ఈ సంఘటన 2026 మార్చి 11న జరిగింది.

## గిరిజన విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ



**ఆసిఫాబాద్, మార్చి 11 (ప్రభాత సమాచారం)**
కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఆసిఫాబాద్ డివిజన్ పరిధిలో గిరిజన ప్రాంతాల విద్యార్థులకు అదనపు ఎస్పీ చిత్తరంజన్ ఐపీఎస్ సేవా హస్తం అందించారు. "పోలీసులు మీకోసం" కార్యక్రమంలో భాగంగా పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు పరీక్షా సామగ్రిని పంపిణీ చేశారు. మొత్తం 2500 పరీక్ష ప్యాడ్లు, 10 వేల పెన్నులు, 2500 వాటర్ బాటిల్స్ అందజేశారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ధైర్యంగా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సీఐలు, ఎస్‌హెచ్‌ఓలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సిర్పూర్ పేపర్ మిల్స్‌లో సర్టిఫికెట్ పంపిణీ కార్యక్రమం



**కాగజ్‌నగర్, మార్చి 11 (ప్రభాత సమాచారం)**
కాగజనగర్‌లోని ఎస్పీఎం లిమిటెడ్ తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన టైలరింగ్, కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాల ముగింపు సందర్భంగా సర్టిఫికెట్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించింది. నైపుణ్యాభివృద్ధి లక్ష్యంగా నిర్వహించిన ఈ శిక్షణలో పాల్గొన్న మొత్తం 214 మంది లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. టైలరింగ్‌లో 5 బ్యాచ్‌లు, కంప్యూటర్ శిక్షణలో 2 బ్యాచ్‌లకు చెందిన వీరు శిక్షణ విజయవంతంగా పూర్తి చేశారు. స్థానిక యువత, మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం, వారి నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు.

## లేబర్ కోడ్‌లపై అవగాహన కార్యక్రమం

**మందమర్రి, మార్చి 11 (ప్రభాత సమాచారం)**
కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్స్ తో కార్మికులకు ఎలాంటి నష్టం వాటిల్లదని డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ భీష్మ భూషణ్ పేర్కొన్నారు. మందమర్రిలోని జిఎం కార్యాలయంలో నాలుగు లేబర్ కోడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

# ప్రజాపాలన -ప్రగతి ప్రణాళికలో భాగంగా సేఫ్టీ అవగాహన ర్యాలీ

**కాగజ్‌నగర్, మార్చి 11 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా, సేఫ్టీ డే సందర్భంగా కాగజ్‌నగర్‌లో సిర్పూర్ పేపర్ మిల్స్ ఆధ్వర్యంలో భద్రతా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఫ్యాక్టరీల శాఖ సూచనల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజలకు భద్రతపై అవగాహన కల్పించారు. ఎస్పీ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని, భద్రతా నియమాలను పాటించాలనే సందేశాన్ని అందించారు. ఈ ర్యాలీలో వైస్ ప్రెసిడెంట్ మిశ్రా, డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నిజామాబాద్ శ్రీమతి చి. లక్ష్మి కుమార్, జీఎం గిరి పాల్గొన్నారు.




# ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన ఇసుక టిప్పర్



**బస్సులో 34మంది ప్రయాణికులు**
**తప్పిన పెద్ద ప్రమాదం - డ్రైవర్‌కు తీవ్ర గాయాలు**
**మరో ఆరుగురికి స్వల్ప గాయాలు**

**ముథోల్, మార్చి 11 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా బాసరలోని శివాజీ చౌక్ ఫ్లైఓవర్ వద్ద సోమవారం ఆర్టీసీ బస్సు, ఇసుక టిప్పర్ ఢీకొన్నాయి. నిజామాబాద్ నుంచి భైంసాకు 34మంది ప్రయాణికులతో వెళ్తున్న బస్సు టిప్పర్ను ఢీకొట్టింది. ఆర్టీసీ డ్రైవర్ రియాజ్ అప్రమత్తతతో పెద్ద ప్ర మాదం తృటిలో తప్పిందని స్థానికులు తెలిపారు. ఈ ఘటనలో డ్రైవర్కు తీవ్ర గాయాలు కాగా, ప్రయాణికులు స్వల్పంగా గాయపడ్డారు. వీరిని పోలీ సులు భైంసా ఏరియా ఆస్పత్రికి తరలించారు. టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు ఆరోపి స్తున్నారు. బిదిరెల్లి వద్ద పోలీస్ చెక్ పోస్ట్ ఉండడంతో ఇసుక అక్రమ రవాణా చేసేవారు బాసర మార్గాన్ని ఎంచుకుంటున్నారని సమాచారం. నాయగామ్ రోడ్డు మీదుగా రాత్రి వేళల్లో పదుల సంఖ్యలో హైవా వాహనాల ద్వారా ఇసుక తరలిస్తుండడమే ఇలాంటి ప్రమాదాలకు కారణమవుతోందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# సాంకేతిక లోపంతో ఫార్మర్ రిజిస్ట్రీ అంతంతే

**కాగజ్‌నగర్, మార్చి 11 (ప్రభాత సమాచారం)**
గ్రామాల్లో ఫార్మ ర్ రిజిస్ట్రీ నామమాత్రంగానే కొనసాగుతోంది. ప్రతి రైతు వివరాలు డిజిటల్ రూపంలో ఆధార్, సెల్‌ఫోన్ నంబర్, పట్టాదారు పాస్ పుస్తకం, భూముల సర్వే నంబర్లు, సాగు తదితర వివరాలు అనుసంధానం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో నమోదు చేస్తున్న రైతులకు 11 అంకెలతో కూడిన ఐడీని అందిస్తారు. మే 5న వ్యవసాయాధికా రులు ఈ ప్రక్రియ ప్రారంభించారు. మండలంలో 24పం చాయతీల పరిధిలో సుమారు 12 వేల మంది రైతులు ఉన్నారు. ఆయా గ్రామాల్లో ఫార్మర్ రిజిస్ట్రీ మందకొడి గా సాగుతోంది. వ్యవసాయాధికారులు, ఇతర పనుల్లో ఉండడం, ఆపై ఏర్పడిన యూరియా కొరత, పంటల నమోదు ప్రక్రియలో బిజీగా మారడంతో మండలం లో రైతులు గుర్తింపు సంఖ్య 60 శాతం వరకు మాత్రమే పూర్తయింది. క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పిస్తున్నప్పటికీ పలు కారణాలతో ఈ ప్రక్రియ శర వేగంగా సాగడం లేదు. ఆశించిన స్థాయిలో నమోదు ఆసక్తి చూపడం లేదు. సాంకేతిక లోపాలు ఇతరాత్ర కారణాలు వివరాల నమోదుకు ఆటంకాలుగా మారా యి. కొందరు ఇతర ప్రాంతాల్లో ఉండడం, మరో అడ్రస్‌లో ఆధార్ కార్డు ఉండడంతో ఇబ్బందికరంగా మారుతోంది. ప్రస్తుతం వానాకాలం సాగు చేసిన పంటల ఉత్పత్తులు రైతుల చేతికి అందుతున్నాయి. పత్తి, వరిధాన్యం కొనుగోలు కోసం చేపట్టాల్సిన పను ల్లో అధికారులు బిజీగా మారారు. అడపాదడపా ఈ ప్రక్రియ చేపడుతున్నా ఆశించిన ఫలితం కనిపిం చడం లేదు. ప్రతి రైతు సమాచారం అందుబాటులో ఉంచు కునేలా వారికి యూనిక్ కోడ్ నంబరు కేటాయించాలని కేంద్రం నిర్ణయించింది. వ్యవసాయ అధికారులు కేటాయించే 11 అంకెల ఐడీలో రైతులకు సంబంధిం చిన అన్ని వివరాలు సమాచారాన్ని పొందుపరుస్తా ౾. రైతు కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్నే సంక్షేమ పథకాల విష యంలో యూనిక్ కోడ్‌ను పరిగణలోకి తీసుకోక పోయి నా భవిష్యత్‌లో పీఎం కిసాన్, ఇతర పథకాల డిజిటల్ అగ్రి కల్చర్ ప్లాట్ ఫ్లామ్స్‌కు అనుసంధానం చేయను న్నట్లు అధికారులు అంటున్నారు. తద్వారా భవిష్యత్‌లో లబ్ధి పొందే అవకాశం ఉంటుంది. ఫార్మర్ రిజిస్ట్రీ నిరంతరం కొనసాగే ప్రక్రియ. పలు కారణాలతో కొంత మేరకు ఆలస్యంగా కొనసాగు తోంది. కేంద్ర ప్రభుత్వం వద్ద రైతులకు సంబంధిం చిన సమాచారం ఉండాలనే లక్ష్యంతో యూనిక్ కోడ్ నంబర్ కేటాయింపు ప్రక్రియను ప్రారంభించింది. భవిష్యత్‌లో ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకా ల అనుసంధానం చేసే అవకాశం ఉండవచ్చు.



## మంత్రి జూపల్లిని కలిసిన ఎమ్మెల్యే వినోద్

**బెల్లంపల్లి, మార్చి 11 (ప్రభాత సమాచారం)**
ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావును బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ రాష్ట్ర సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన అంశాలపై ఇరువురూ చర్చించారు. నియోజకవర్గ అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి సహకరించాలని ఎమ్మెల్యే మంత్రిని కోరారు. ఎమ్మెల్యే విజ్ఞప్తికి మంత్రి జూపల్లి కృష్ణారావు సానుకూలంగా స్పందించి, నియోజకవర్గ అభివృద్ధికి సహకారం అందిస్తానని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే గడ్డం వినోద్ తెలిపారు.

## అటవీ శాఖ ఆధ్వర్యంలో మీడియా వర్క్‌షాప్

**వన్యప్రాణి సంరక్షణపై అవగాహన**

**కాగజ్‌నగర్, మార్చి 11 (ప్రభాత సమాచారం)**
కొమరంభీం జిల్లా సిర్పూర్ రేంజ్‌లోని ఇటీక్యాలపహాడ్ ప్లాంటేషన్స్ వద్ద మార్చి 12న ఉదయం 8:30 గంటలకు అటవీ శాఖ ఆధ్వర్యంలో వన్యప్రాణి నిర్వహణ, పరిరక్షణ కార్యక్రమాలపై మీడియా వర్క్‌షాప్ జరగనుంది. ఈ కార్యక్రమంలో ఫోటో ప్రదర్శన, ఆవాసాల పునరుద్ధరణ పనుల సందర్శన, వన్యప్రాణి పర్యవేక్షణ కార్యక్రమాలపై వివరణ ఇవ్వబడుతుంది. జిల్లా, మండల స్థాయి మీడియా ప్రతినిధులు హాజరుకావాలని అటవీ శాఖ సూచించింది.









# దేశాభివృద్ధికి జనగణనే దిక్సూచి

**ఆదిలాబాద్, మార్చి 11 (ప్రభాత సమాచారం)**

దేశాభివృద్ధి, భవిష్యత్ ప్రణాళికల రూపకల్పనకు పకడ్బందీగా జరిగే జనగణనే దిక్సూచిగా ఉంటుందని ఉట్నూర్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాటే అన్నారు. బుధవారం ఆదిలాబాద్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన “భారత జనగణన-2027”కు సంబంధించిన జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారుల మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ఆయన అదనపు కలెక్టర్ రాజేశ్వర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ, జనగణన నుండి జనకల్యాణం అనే నినాదంతో కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. క్షేత్రస్థాయిలో సేకరించే సమాచారం భవిష్యత్తు సంక్షేమ పథకాలకు ఆధారమవుతుందని, అందువల్ల ఎక్కడా పొరపాట్లు లేకుండా గణన చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా మారుమూల గిరిజన తండాల్లో ఏ ఒక్క ఇల్లు కూడా మిగలకుండా గణన నిర్వహించాలన్నారు. అదనపు కలెక్టర్ రాజేశ్వర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరుగుతున్న మొట్ట మొదటి జనగణన ఇదని తెలిపారు. దేశంలో ఇది 16వ జనగణనగా నిర్వహించబడుతుందని చెప్పారు. ఈ ప్రక్రియ రెండు దశల్లో జరుగుతుందని వెల్లడించారు. మొదటి దశలో భాగంగా హౌస్ లిస్టింగ్ ప్రక్రియ మే 11, 2026 నుంచి జూన్ 9, 2026 వరకు జరుగుతుందని తెలిపారు. ఇందులో ఇంటి నిర్మాణం, వసతులు, కుటుంబ యజమాని వివరాలు తదితరంగా 33 అంశాలపై సమాచారం సేకరిస్తారని చెప్పారు. రెండో దశగా జనాభా గణన ఫిబ్రవరి 2027లో నిర్వహించి, మార్చి 1, 2027ను రిఫరెన్స్ తేదీగా పరిగణిస్తారని వివరించారు. దేశంలో తొలిసారిగా ఈసారి జనగణనను పూర్తిస్థాయిలో డిజిటల్ విధానంలో నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. మొబైల్ యాప్‌లు, వెబ్ పోర్టల్ ద్వారా గణన చేపట్టడంతో పాటు, ప్రజలు తమ వివరాలను తామే స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే సౌకర్యం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. గణన ప్రారంభానికి 15 రోజుల ముందే ప్రత్యేక పోర్టల్ అందుబాటులోకి రానుంది. ఈ శిక్షణా కార్యక్రమంలో హైదరాబాద్ జనాభా గణన విభాగం గణాంక అధికారులు ఆదెపు వినయ్, వై. జంగయ్యలు అధికారులకు శిక్షణ ఇచ్చారు. ప్రతి మండలంలోని రెవెన్యూ గ్రామాలు, వార్డులను గణన బ్లాకులుగా ఎలా విభజించాలనే అంశాలపై అవగాహన కల్పించారు. మార్చి 13 వరకు ఈ శిక్షణ కొనసాగనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ రవీందర్ రాథోడ్, డీపీఓ రమేష్, తహసీల్దార్లు, ఎంపీడీఓలు పాల్గొన్నారు.

# తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్‌లో ఇఫ్తార్ వేడుకలు



**ఆదిలాబాద్, మార్చి 11 (ప్రభాత సమాచారం)**

రంజాన్ మాసం క్రమశిక్షణకు, త్యాగానికి, సోదరభావానికి ప్రతీక అని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. బుధవారం స్థానిక మైనారిటీస్ రెసిడెన్షియల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై విందును స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పవిత్ర రంజాన్ మాసం క్రమశిక్షణకు, త్యాగానికి, సోదరభావానికి ప్రతీక అన్నారు. మైనారిటీ పాఠశాలల్లో విద్యార్థుల కోసం ప్రభుత్వం అన్ని సౌకర్యాలను కల్పిస్తోందని, ముఖ్యంగా రంజాన్ నెలలో ముస్లిం ఉద్యోగులకు, విద్యార్థులకు ప్రత్యేక వెసులుబాట్లు కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 29 మంది విద్యార్థులు ఖురాన్ పఠనం చేయడంపై కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని మంచి పౌరులుగా ఎదగాలని, త్వరలో జరగనున్న పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. అనంతరం పాఠశాలలోని కిచెన్, స్టోర్ గదిని పరిశీలించి, రిజిస్టర్ల నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని, మెనూ ప్రకారం భోజనం అందించాలని, పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి అబ్దుల్ కలీమ్, పాఠశాల ప్రిన్సిపాల్స్ ఆసిఫ్, నితీష్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విలేకరులు
కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
తెలుగులో తప్పులు లేకుండా రాయగలిగి సామాజిక స్పృహతో స్పందించే ఉత్సహం, అవినీతి, అక్రమాలు వెలికితీసే ధైర్యం, ప్రశ్నించే తత్వం ప్రజా సమస్యలను వెలికితీసి పాత్రికేయ వృత్తిలో రాణించాలనే ఆసక్తి మీలో ఉందా.. ఆ అవకాశాన్ని ప్రభాత సమాచారం దినపత్రిక కల్పిస్తుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాలోని మండల కేంద్రాల్లో, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో విలేకరులుగా పనిచేసేందుకు ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
సయ్యద్ కరీం, ఎడిటర్ - ప్రభాత సమాచారం తెలుగు దినపత్రిక
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

## విద్యార్థి దశ నుంచే సేవాభావం అలవర్చుకోవాలి

**ఉట్నూర్, మార్చి 11 (ప్రభాత సమాచారం)**

ఉట్నూర్ పీఎంఆర్సీలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి ‘ఎన్ఎస్ఎస్ యూత్ ఫెస్టివల్’లో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, కాకతీయ యూనివర్సిటీ వీసీ ప్రొ. ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే బొజ్జు తన డిగ్రీ రోజుల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్‌గా పనిచేసిన అనుభవాన్ని గుర్తుచేసుకున్నారు. విద్యార్థులు సామాజిక సేవలో చురుగ్గా పాల్గొనాలని, చదువుతో పాటు అన్ని రంగాల్లోనూ రాణించాలని పిలుపునిచ్చారు.






### కాంగ్రెస్ పార్టీతోనే

## రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**నిర్మల్, మార్చి 11 (ప్రభాత సమాచారం)**

కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరఫున గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లకు సన్మానం చేశారు. డిసిసి అధ్యక్షుడు బొజ్జు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల ప్రకారం మండల స్థాయి జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేయాల్సి ఉందని, పార్టీ కోసం కష్టపడి పని చేసే వారికి కమిటీలలో అవకాశం ఇచ్చి కాంగ్రెస్ పార్టీని బూత్ లెవల్ నుండి పై స్థాయి వరకు బలోపేతం చేయడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. దీనికి ప్రతి ఒక్క కార్యకర్త సహకారం అవసరం ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ చంద్రశేఖర్ గౌడ్, నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జి శ్రీహరి రావు, మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్, అప్పల గణేష్ చక్రవర్తి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అర్జుమన్ అలీ , ముధోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, అవేజ్, ఎంబడి రాజేశ్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## రైస్ మిల్ యజమాని ‘వొజ్జల’ అరెస్ట్

**కౌటాల, మార్చి 11 (ప్రభాత సమాచారం)**

కౌటాల మండలంలోని శ్రీ వెంక టేశ్వర రైస్ మిల్ యజమాని వొజ్జల వెంకటేశ్వర్‌ను ప్రభుత్వ ధాన్యం దుర్వినియోగం కేసులో పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం వొజ్జల వెంకటేశ్వర్ తెలంగాణ స్టేట్ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ లిమిటెడ్ తో కస్టమ్ మిల్లింగ్ ఒప్పందం చేసుకుని రబీ 2022 రబీ 2023 సీజన్లకు సంబంధించిన ప్రభుత్వ వడ్లను మిల్లింగ్ చేసి బియ్యంగా ప్రభుత్వానికి అందజేయాల్సి ఉంది. సుమారు 1353 మెట్రిక్ టన్నుల ప్రభుత్వ ధాన్యాన్ని మిల్లింగ్ చేసి ఇవ్వకుండా దుర్వినియోగం చేసినట్లు విచారణలో వెల్లడైంది. ఫైన్, వడ్డీతో కలిపి మొత్తం సుమారు 1693 మెట్రిక్ టన్నుల వడ్లు లేదా దాదాపు రూ.6.27 కోట్ల విలువైన ధాన్యాన్ని ప్రభుత్వానికి ఇవ్వకుండా అక్రమంగా విక్రయించినట్లు అధికారులు తెలిపారు. ఈ బియ్యాన్ని కరీంనగర్ ప్రాంతంలోని లిక్కర్ ఫ్యాక్టరీలు , ఫీడ్ కంపెనీలకు విక్రయించినట్లు పోలీసు విచారణలో తేలింది. సివిల్ సప్లయ్స్ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరు పరిచినట్లు పోలీసులు తెలిపారు. విచారణ కొనసాగుతోంది.